# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 30, డిసెంబర్ 2025 | 16 పేజీలు




2 లో..

## కొండగట్టు అంజన్న ఆలయంకు..

# పవన్ సుతుడి కాంతులు

**అంజన్న చెంతకు రూ,35,19 కోట్ల వెంకన్న నిధులు**

**జనవరి 3న పవన్ రాక,, ఖరారైన ముహూర్తం**

**96 వసతి గదులు, మాల విరమణ కేంద్రం కు పవన్ చేతుల మీదుగా శంకుస్థాపనలు**

**పవన్ సంకల్పంతో టిటిడి నిధులతో అంజన్నాలయానికి అభివృద్ధి అడుగులు**

**పరవశించిపోతున్న పవన్ అభిమానులు , భక్తులు**

**జోరందుకున్న పాలాభిషేకాలు,,, పవన్ రాక కోసం తెరిచిన దారులు**

**మల్యాల, ప్రభాతవార్త**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు అత్యంత మహిమాన్విత శక్తి గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ఇప్పుడు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో మరోసారి తెరపైకిఎక్కింది, ఈసారి అంజన్నకు పరమ భక్తుడైన , పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు అంజన్న స్వామి ఆలయం కు టీటీడీ నిధులు కేటాయించడం, వాటి పనుల ప్రారంభానికి కొండగట్టు పర్యటన షెడ్యూల్ ఖరారు కావడం పవర్ స్టార్ కొండగట్టు పై స్పెషల్ ఫోకస్ పెట్టడం ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో హాట్ హాట్ టాపిక్ గా మారింది, మరోవైపు ఏళ్ల తరబడి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న భక్తులకు కొండగట్టు కు పై పవర్ స్టార్ ఏపీ లోని టీటీడీ నిధులు



2 లో..

## మున్సిపల్ ఎన్నికలకు..

# ముహూర్తం!

**మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వ నిర్ణయం**

**పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల జాబితాల ప్రకటనకు ఈసీ నోటిఫికేషన్**


**గోదావరిఖని, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి అనుగుణంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల జాబితాలను ప్రకటించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్నికల ప్రక్రియకు అధికారికంగా తెరలేవడంతో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ కార్యకలాపాలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. పదవీకాలం ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో స్థానిక పాలనను తిరిగి బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించింది. విద్యార్థుల పరీక్షలు ప్రారంభమయ్యేలోపే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలన్న లక్ష్యంతో సమయపట్టిక రూపొందించినట్లు సమాచారం. ఓటరు జాబితాలపై అభ్యంతరాలకు అవకాశంఎన్నికల కమిషన్ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, పోలింగ్ స్టేషన్ వారీగా సిద్ధం చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలను సంబంధిత మున్సిపాలిటీలు,

# భయం భయం

**కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:**

అటవీ గ్రామాల్లో చిరుత పులి సంచారం కలకలం రేపుతుంది. నాలుగు రోజులగా వరుసగా అటవీ ప్రాంతంను అనుకోని ఉన్న గ్రామాలలో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. అదును చూసి గొర్రెల మందలపై దాడికి యత్నిస్తుండడంతో ఏటు వైపు నుండి చిరుత దాడి చేస్తుందోనని పశువుల, గొర్ల కాపారులు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం, సోమవారం కోనరావుపేట మండలంలోని మరి మద్ల గ్రామంలో చిరుత సంచరించింది. గొర్రెల కాపారులు



**అటవీ గ్రామాల్లో చిరుత సంచారం**

**నాలుగు రోజులుగా భయం గుపిట్లో జనం**

**కాపరుల కళ్ల ముందే గొర్ల మందపై దాడి**

**చర్యలు తీసుకోని అటవీ అధికారులు**

**నిర్లక్ష్యానికి నిదర్శనంగా అటవీ అధికారులు**

**అడవిలోకి వెళ్లేందుకు పశువుల, గొర్ల కాపర్ల భయాందోళనలు**

2 లో..

## కొండగట్టు అంజన్న ఆలయంకు" పవన్ " సుతుడి కాంతులు

(మొదటి పేజీ తరువాయి..)

తెప్పించడం, ఇక కొండగట్టుకు మహర్దశ వచ్చినట్లేనని అంజన్న భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, కొండగట్టు ఇక రానున్న రోజుల్లో అందనంత స్థాయికి అభివృద్ధి చెందడం ఖాయమని, తెలంగాణ ఏర్పడి నప్పటికీ అభివృద్ధి చెందని కొండగట్టు, పక్క రాష్ట్రం ఉపముఖ్యమంత్రి ఆలయం కు నిధులు తెప్పించి తన పవర్ ఏంటో చూపించారని భక్తులు , అటు జనసేన నాయకులు ఆనందోత్సవాలతో పవన్ ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు నిర్వహించడంతో, ఇప్పుడు అందరి దృష్టి కొండగట్టుపై మళ్లింది, అది కూడా,, సినీ రంగంలో పవర్ స్టార్,,,,, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్టీరింగ్ కొండగట్టు వైపు తిప్పడం తో ఇప్పుడు సర్వత్ర ఆసక్తి నెలకొంది,, పక్క రాష్ట్రంకు చెందిన పవన్ కళ్యాణ్ అంజన్న ఆలయం అభివృద్ధిపై దృష్టి సారించడం దీనికి కారణం,,,,,,శ్రీ స్వామి వారిపై అపారమైన నమ్మకం, భక్తి పారవశ్యం కలిగిన పవన్ కళ్యాణ్ తెలుగు రాష్ట్రాలలో ఊహించని విధంగా కొండగట్టు అంజన్న ఆలయం పై , ఇక్కడికి వచ్చే భక్తుల సమస్యలను గుర్తించి అంజన్న ఆలయానికి ఏదో ఒకటి చేసి తీరాలన్న తపనతో చిరకాలం భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు, స్వామి వారికి ఒక భక్తునిగా పవన్ కళ్యాణ్ దృఢ సంకల్పంతో సాహసోపేతమైన బృహత్ కార్యక్రమానికి నాంది పలికారు, ఎందరో వీవీపీలు, వివిఐపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, ఉన్నతాధికారులు, సామాన్యుల సైతం కొండగట్టు అంజన్న సన్నిధికి వచ్చి స్వామివారిని తమ కోరికలు నెరవేరాలని కోరుకుంటారు, ఆ తర్వాత వచ్చి మొక్కులు తీర్చుకొని వెళ్ళిపోతారు, అంతేగాని చిన్నపాటి కానుకల తప్ప, భక్తులకు ఒక్క శాశ్వత అభివృద్ధి పని చేసింది ఉండదు, వారి కోరికలను తీర్చడమే అంజన్నకు విధిగా మారగా,,,,, ఆలయంలో భక్తుల సమస్యలు రోజు రోజుకి పెరిగి పోయాయి, భక్తులకు , మాల విరమణ స్వాములకు గదుల వసతి లేక ఇబ్బందులు పడుతున్న వైనం కొండగట్టుకు వచ్చిన పవన్ కళ్యాణ్ కు స్థానిక అర్చకులు అధికారులు విన్నవించడంతో పవన్ కళ్యాణ్ వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఇటీవల తిరుమల తిరుపతి బోర్డులో కొండగట్టుకు 35.19 కోట్ల నిధులను కేటాయించడంలో ప్రధాన పాత్ర వహించారు, పక్క రాష్ట్రం భక్తుడు ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉండి కొండగట్టుకు ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించడం అభివృద్ధికి బాటలు వేయడం తెలంగాణ రాష్ట్రంలోనే ఇప్పుడు హాట్ ,,,హాట్ టాపిక్ గా మారింది, ఈ నిధులతో 96 వసతి గదులు 200 మంది భక్తులు కూర్చునేలా మాలవిరమణ కేంద్రం నిర్మాణ పనులకు టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు కూడా ఇటీవల కొండగట్టు సందర్శించి స్థలాలను పరిశీలన జరిపి వెళ్లారు, ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించి కొండగట్టు అంజన్న స్వామి పై భక్తుడి ఆరాటం కేవలం పవన్ కళ్యాణ్ కి దక్కిందని, పవన్ సాహసోపేతమైన నిర్ణయం కొండగట్టుకు అభివృద్ధి అడుగులు వేసినట్లేనని ఇక్కడి భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ జగిత్యాల జిల్లాలో పవన్ ఫ్లెక్సీలకు అభిమానులు భక్తులు పాలాభిషేకాలు చేస్తున్నారు, ఇదిలా ఉండగా,కొండగట్టులో జరిగే మహా పుణ్య కార్యక్రమానికి పవర్ స్టార్ జనవరి 3 శనివారం ముహూర్తం ఖరారు కాగా, ఈ మేరకు ఆలయ అధికారులు భూమి పూజ కార్యక్రమాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు, పవన్ రాక సందర్భంగా, ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, నిర్మాణ పనులకు భూమి పూజ, జేఎన్టీయూలో అధికారులతో సమీక్ష, బృందావన్ గార్డెన్ లో ఆగి అక్కడనుండి నేరుగా బేగంపేట విమానాశ్రయానికి వెళ్తారని అధికారిక ప్రకటన నిలబడింది, కాగా, డిప్యూటీ సీఎం హోదాలో వస్తున్న పవన్ కళ్యాణ్ కి భారీ ఎత్తున స్వాగతం పలకాలని ఇక్కడి నేతలు, భక్తులు, అభిమానులు సన్నాహాలు చేస్తుండగా, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రోటోకాల్,

భారీ భద్రత, పోలీసు వివిధ శాఖల ఉన్నతాధికారులు కొండగట్టు లో భక్తులకు ,అతిథులకు ఇబ్బందులు కలగ కుండా ఏర్పాట్ల పై సన్నహాలు చేస్తున్నారు, తెలంగాణ ప్రభుత్వం తరఫున కూడా పవన్ కళ్యాణ్ కి అభినందనలు తెలపడానికి కూడా ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నట్లు తెలిసింది ,లక్షలాదిమంది అభిమానులు కలిగిన పవన్ కళ్యాణ్, కొండగట్టు అంజన్న చింత చేపట్టిన బృహత్ కార్యక్రమం వన సర్వత్ర హర్షాలు వెలుబడ గా, డిప్యూటీ సీఎం హోదాలో కూడా రావడం కొండగట్టులో ఇటు అధికారులు, అటు అభిమానులు , భక్తులు వేల సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు వర్గాలు భద్రత ఏర్పాట్లపై రెండు రాష్ట్రాల పోలీసులు అధికారులు సమీక్షలు జరుపుతున్నారు,

## ముున్సిపల్ ఎన్నికలకు ముహూర్తం!

(మొదటి పేజీ తరువాయి..)

కార్పొరేషన్ల కార్యాలయాల్లో ప్రదర్శించనున్నారు. ఓటర్ల పేరు చేర్పు, తొలగింపు, సవరణలకు నిర్ణీత గడువులో అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరించనున్నారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు.రాజకీయ పార్టీల సన్నాహాలుఎన్నికల నోటిఫికేషన్‌కు ముందస్తు సంకేతంగా ఈ ప్రక్రియను రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలు కూడా అభ్యర్థుల ఎంపిక, బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు, ఓటర్లతో సమన్వయం వంటి కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలే ప్రధాన అస్త్రంగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.అభివృద్ధే ఎజెండాఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన భారీ నిధులతో పట్టణ స్థానిక సంస్థల్లో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు వంటి మౌలిక వసతుల పనులు వేగంగా సాగుతున్నాయి. ఇవే ఎన్నికల్లో ప్రధాన ప్రచార అంశాలుగా మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.మొత్తంగా, ఓటర్ల జాబితాల ప్రకటనతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైనట్లుగా భావించవచ్చు. రానున్న రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడితే పట్టణ రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి.

## సరిపడా యూరియా నిల్వలు లభ్యం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి యూరియా పంపిణీ ప్రారంభం

### యూరియా లభ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, డిసెంబర్ 29, ప్రభాత వార్త:



ఖమ్మం జిల్లాలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి!!సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజులకు సంబంధించి 13 వేల 642 మెట్రిక్ టన్నుల యూరియా ఖమ్మం జిల్లాకు అవసరం ఉండగా, మనకు ఇప్పటి వరకు 9 వేల 407 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 5 వేల 100 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరత లేదని తెలిపారు.ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్!!వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి!! యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సాగు చేసే పంట స్వభావం అనుగుణంగా యూరియా సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని, అధికంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాంబో ప్లాంటేషన్ ను సందర్శించిన ఎఫ్డిఓ కోటేశ్వరరావు

అన్నపురెడ్డిపల్లి,డిసెంబర్ 29,ప్రభాతవార్త

తెలంగాణ అటవీశాఖ చంద్రుగొండ రేంజ్లోని అన్నపురెడ్డిపల్లి వెదురు ప్లాంటేషన్,అటవీప్రాంతాన్ని అటవీ శాఖ ఉన్నతాధికారి(ఎఫ్డి ఓ) ఉట్టరకవటం కోటేశ్వరరావు సోమవారం సందర్శించారు.వన సంరక్షణ సమితి సమక్షంలో జరుగుతున్న బాంబో ప్లాంటేషన్లోని బాంబో ప్లాంట్స్ కటింగ్ పనులను పరిశీలించారు.బ్యాంబో కటింగ్ పనులకు కావలసిన కూలీలను పెంచాలని.వెదురు కర్రల నిల్వకు అవసరమయ్యే అనువైన స్థలం ఎంపిక కోసం సిబ్బందితో చర్చించారు.సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించి.పలు సూచనలు చేశారు.అటవీశాఖ అధికారి సందర్శనలో అధికారులు ఎఫ్ఆర్ఓ చాట్ల ఎల్లయ్య,ఎఫ్ఎస్ఓ అమరేంద్ర సింగ్,ఎఫ్బిఓలు తాటి ఆదినారాయణ,నరసింహారావు,వన సంరక్షణ సమితి అన్నపురెడ్డిపల్లి చైర్మన్ చెదురుపల్లి రాములు,విఎస్ఎస్ సభ్యుడు వడ్డెపల్లి బాబు,బేస్ క్యాంప్ సిబ్బంది పోకల మురళీకృష్ణ,చెదురుపల్లి సుధాకర్ తదితరులు ఉన్నారు.

## భయం భయం..

(మొదటి పేజీ తరువాయి..)

రోజువారిగా గ్రామశివారులోని అటవీ ప్రాంతంలో గొర్రెల మందను మేత కోసం తోలుకెళ్లారు. మధ్యాహ్నం సమయంలో తేకుల మడుగు ప్రాంతంలో గొర్రెల మంద మేస్తున్న ప్రాంతంలో చిరుత పులి ఒక్కసారిగా దాడికి యత్నించింది. మందలోని మేకను కాపారుల కళ్ల ముందే నోటితో బిగపట్టుకుని వెళుతుండగా, గమనించిన గొర్రెల కాపారులు తోట్ల మల్లేశం కేకలు వేశాడు. వెంటనే కేకలు విని చిరుత మేకను అక్కడే వదిలి పారిపోయింది. అదే ప్రాంతంలో మరో మందపై చిరుత దాడి చేసి ముచ్చర్ల మహేందర్‌కు చెందిన గొర్రెను చంపివేసి అటవీ ప్రాంతంలోకి లాక్కెల్లింది. దీంతో ఉన్నట్టుండి ఒక్కసారిగా చిరుత కనపడడంతో గొర్రెల కాపారులు ఉలిక్కిపడ్డారు. వెంటనే గొర్రెల మందలను తొలుకుని ఇంటికి వచ్చారు. సోమవారం మరిమడ్ల గ్రామ శివారు లోని కొండ చెరువు ప్రాంతంలోకి గొర్రె మందలను తీసుకొనివెల్లగా,

అక్కడ చిరుత పులి అరుపులు, అడుగులు కనిపించడంతో భయానికి లోనై గ్రామ సమీపానికి మందులు తోలుకొని వచ్చారు. నామమాత్రంగా అటవీ అధికారులు రావడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గొర్ల కాపారులు ఆరోపించారు. అటవీ ప్రాంతంలో ఎలాంటి బోర్డులు, పనులు ఏర్పాటు చేయకపోవడంతో పాటు, పులి సంచారం పై ప్రజలు అవగాహన కల్పించడంలో అటవీశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

గత నాలుగు రోజులుగా మరిమడ్ల వట్టిమర్ల ప్రాంతాల్లో చిరుత పులి సంచరించిన ప్రజల్లో భయాన్ని పోగొట్టేందుకు ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహించకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అటవీ ప్రాంతాల గ్రామాల్లో పులి సంచారం పై చర్యలు తీసుకొని బోనులు, బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చైనా మాంజా విక్రయించిన వినియోగించిన చర్యలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

పక్షులతో పాటు, ప్రజలకు ప్రమా దకరంగా మా రిన చైనా మాంజాను ఎవరైనా విక్ర యించిన, విని యోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## ట్రైనింగ్స్ బయలుదేరిన భద్రాద్రి జిల్లా యువత



కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో యువతి, యువకులకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ఎస్సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్), రెడింగ్టన్ ఫౌండేషన్ సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్, 100 శాతం ప్లేస్మెంట్ సపోర్ట్ ప్రోగ్రాం కు 26 మంది యువతి యువకులు ఎంపికయ్యారు. వారు సోమవారం కలెక్టరేట్ నుండి వారికోసం ప్రత్యేకంగా బస్ ఏర్పాటు చేసి హైదరాబాద్ ట్రైనింగ్స్ కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ… జిల్లాలోని పేద కుటుంబాలకు చెందిన యువతి యువకులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతూ ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న రంగం లాజిస్టిక్స్, ఎక్స్పోర్ట్, ఇంపోర్ట్ రంగమని, ఈ రంగంలో 100 శాతం ప్లేస్మెంట్ సపోర్ట్ ఉన్నందున ప్రతిఒక్కరు ట్రైనింగ్ తీసుకొని ఉద్యోగం పొందాలని, మీ కుటుంబ సభ్యులు గర్వ పడేలా, జిల్లాకు ఆదర్శవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఎనిమిదిపాఠశాలలకు స్వచ్ఛ పాఠశాల అవార్డులు ప్రదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:
జిల్లాలోని ఎనిమిది పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాల అవార్డు ప్రదానం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్లో స్వచ్ఛత అంశంలో ఉత్తమ పనితీరు కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లాస్థాయి అవార్డులను, ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం కింద 6 ముఖ్య అంశాలలో స్వీయ మదింపు నిర్వహించుకున్నాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠశాలలను బయటి వారి నుంచి తనిఖీ చేయించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డులు ప్రదానం చేయడం జరిగిందని అన్నారు. త్రాగునీటి వసతి, మరుగుదొడ్ల మూత్రశాలల నిర్వహణ, విద్యార్థులకు చేతులు పడుకోవడానికి సౌకర్యాలు, పాఠశాల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థుల ప్రవర్తన అవగాహన, మిషన్ లైఫ్ కార్యక్రమాలు ( ఏకో క్లబ్ గ్రీన్ క్లబ్బు మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన) ఇటువంటి అంశాలను పరిశీలించి స్వచ్ఛ పాఠశాలలను ఎంపిక చేసామని అన్నారు. స్వచ్ఛ పాఠశాల ఎంపిక కార్యక్రమం ద్వారా పాఠశాలలో హైజిన్ ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణపై అవగాహన మరింత మెరుగుపడిరదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శారద, పిఎం షేక్, కవిత, సంబంధిత ప్రధానోపాధ్యాయులున్నారు.

# పేరుక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

### అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి

రామగిరి, ప్రభాతవార్త:
పేరుక కులస్తులు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని రామగుండం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. సోమవారం రామగిరి మండలం పేరుక సంఘం అధ్యక్షుడు ఉగ్గే కుమార్, ఆధ్వర్యంలో స్థానిక హిల్ పోర్ట్ పాఠశాలలో ముత్తారం, రామగిరి మండలాలలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు లను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పేరుక సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అంతకుముందు సెంటనరీ కాలనీ రాణి రుద్రమ స్టేడియం ముందు అమరవీరుల స్తూపం, మరియు తెలంగాణ ఉద్యమ కారుడు బుద్దె సత్యనారాయణ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, కందుల పోశం, బుద్దె ఉదయ్, లక్కర్తి మల్లయ్య, సందెల కుమార్, చింతల కిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన దృష్ట్యా మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి ఠానాకు తరలించారు. పెండింగ్ బిల్లుల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్ లు హైదరాబాద్ లో చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా బయలుదేరిన మాజీ సర్పంచ్ లను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కట్ట వెంకట్ రెడ్డి, కేతిరెడ్డి అనసూయ వెంకటనర్సింహ రెడ్డి, ఉడుతల వెంకన్న, బిల్లవేణి పర్శరాములు ఉన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

చందుర్తి ప్రభాతవార్త:
చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన ఇందూరి రాములు (45) అనే వ్యక్తి సోమవారం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. మృతుడి తల్లి ఇందూరి సత్తవ్వ తెలిపిన ప్రకారం.. రాములు గత కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నాడు. గతంలో రెండు వివాహాలై విడాకులు కావడంతో తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలుస్తోంది. 2017 నుంచి మతిస్థిమితం తప్పడంతో తల్లి సత్తవ్వ అతనికి చికిత్స చేయిస్తోంది. మందులు వాడుతున్నప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదు. పైగా తరచుగా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లడం, జీవితంపై విరక్తితో చనిపోతానని అనేవాడని సోమవారం తల్లి సత్తవ్వ ఇంటి బయట ఎండలో కూర్చుంది. ఆ సమయంలో రాములు ఇంట్లో వంట చేస్తున్నాడు. గంట తర్వాత సత్తవ్వ ఇంట్లోకి వెళ్లి చూడగా రాములు ఇంటి పైకప్పు దూలానికి పగ్గంతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే ఆమె కేకలు వేయడంతో ఇందూరి రాజు అనే వ్యక్తి వచ్చి పరిశీలించగా అప్పటికే రాములు మృతి చెంది ఉన్నాడు. తన కుమారుడి మరణంపై ఎవరికీ ఎలాంటి అనుమానం లేదని, మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని తల్లి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు చందుర్తి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇంటికి ఆసరాగా ఉండాల్సిన కొడుకు కళ్లముందే విగతజీవిగా పడి ఉండటంతో తల్లి సత్తవ్వ రోదనలు మిన్నంటాయి.

## ఆర్.ఎం.పి ఇంజక్షన్ వికటించి వ్యక్తి మృతి

తంగళ్లపల్లి, ప్రభాతవార్త:



ఆర్ఎంపీ వైద్యుని ఇంజక్షన్ వికటించి ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ హమీద్ సోమ వారం ఉదయం 8 గంటల సమయంలో చాతిలో మంట వస్తుం దని కుటుంబ సభ్యులకు చెప్పగా హమీద్ ను బద్దెనపల్లి గ్రామంలోని ఆర్.ఎం.పి వైద్యుడు మచ్చ పర్శ రాములు వద్దకు తీసుకొని వెళ్లారు. ఆర్ఎంపి వైద్యుడు హమీద్ ను పరీక్షించి రెండు ఇంజక్షన్లు వేయగా 5 నిమిషాలలో అక్కడికక్కడే స్పృహ తప్పి హమీద్ పడిపోయాడు. హమీద్ ఎంతకు స్పృహలోకి రాకపోయేసరికి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికిహమీద్ ను కుటుంబ సభ్యులు తీసుకొని వెళ్లగా వైద్యులు పరిశీలించి చనిపోయాడని తెలిపారు. ఆర్ఎంపీ వైద్యుని నిర్లక్ష్యం వల్ల తన భర్త చనిపోయాడు అని అతని భార్య శాబేర పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ ఉపేందర్ చారి ఆర్ఎంపి వైద్యుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

గోదావరిఖని, ప్రభాత వార్త:
పుస్తె, మట్టెలు కేవలం స్వర్ణకారులు మాత్రమే తయారుచేసి విక్రయించేలా ప్రభుత్వం జీవో జారీ చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే చిత్రపటానికి రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం సోమవారం స్థానిక స్వతంత్ర చౌక్ లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ సింగ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి మాట్లాడుతూ కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా పనులు తగ్గి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్వర్ణకారుల గురించి ఈరోజు జరిగిన అసెంబ్లీ సమావేశాలలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్ రామగుండం కార్పొరేషన్ ఏరియాస్ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్ కోశాధికారి కట్టా శ్రీధరాచారి, నాయకులు శ్రీరామోజు సత్యనారాయణ, శ్రీరామోజు జగన్, గాలిపెల్లి రమేష్, బొజ్జ పురుషోత్తం, గడ్డం వెంకటేశ్వర్లు, కందుకూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### పలు దొంగతనాలలో భాగంగా
# ఇద్దరు దొంగలు అరెస్టు

**-నిందితుల వద్ద 1150 గ్రాముల గంజాయి పట్టివేత**

**-కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:



పలు దొంగతనాలు చేసిన ఇద్దరు దొంగలను చొప్పదండి పోలీసులు అరెస్టు చేసినట్లు కరీంనగర్ రూరల్ ఏసిపి జి విజయ్ కుమార్ తెలిపారు ఈమెరకు చొప్పదండి పోలీస్ స్టేషన్లో సీఐ ప్రదీప్ కుమార్ ఎస్సై నరేష్ రెడ్డి లతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. చొప్పదండి కి చెందిరామ్ టైంకి శివప్రసాద్ , మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన గోగులకొండ మహేష్ లను అరెస్టు చేసినట్లు తెలిపారుఈనెల 29 ఉదయం09:00 గంటల నుండి చొప్పదండి ఎస్సై ఎన్. నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్లాపూర్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు రాగా వాహనాల తనిఖీలో భాగంగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద 1150 గ్రాముల గంజాయి దొరికినది. వారిని విచారించగా వీరిద్దరితో పాటు జూలపల్లి కి చెందిన నీరుమట్ల అజయ్ తో కలిసి గంజాయిని మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుండి తక్కువ ధరలకు తీసుకొని వచ్చి చొప్పదండి ప్రాంతంలో ఎక్కువ ధరకు విక్రయిస్తూ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నట్లు తెలిపారు. వీరు జిల్లాలోని పలు ప్రాంతాలలో చొప్పదండి, కరీంనగర్ రూరల్, తిమ్మాపూర్, రామడుగు గంగాధర పోలీస్ స్టేషన్లో పరిధిలో ట్రాన్స్ఫార్మర్ దొంగతనం చేసి వాటి నుండి వచ్చే కాపర్ ను చొప్పదండిలో గల స్క్రాప్ రిసీవర్ యజమాని అనుమల్ల మల్లేశం అమ్మినట్లు, కరీంనగర్ 2 టౌన్ పరిధిలో గల శర్మ నగర్ లో గల బైక్ దొంగతనం చేసి ఆర్నకొండ లో గల మోడుంపల్లి శేఖర్ కు అమ్మినట్లు ఒప్పుకోగా వాటిని రికవరీ చేశామని తెలిపారువారి నుండి1150 గ్రాముల గంజాయి.కాపర్ వైర్ సుమారు12 కిలోల 58 గ్రాములు1 బైక్ హీరో స్ప్లెండర్ బైక్ . రికవరీ చేశామని తెలిపారు. నిందితుల్లో ఒకరైన రామ్ టైంకి శివ పై గతంలో వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైక్ దొంగతనం, హౌస్ బ్రేకింగ్ కేస్ చొప్పదండి పరిధిలో కాపర దొంగతనం కేసు ఉన్నట్లు పేర్కొన్నారు గోగులకొండ మహేష్ పై కాపర్ దొంగతనం కేసు ఉన్నదని తెలిపారు. పరారీలో ఉన్న మరో నిందితుడు జూలపల్లి కి చెందిన నేరుమట్ల అజయ్ పై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు ఉన్నట్లు తెలిపారు ఈ కేసుల చేదనలో భాగంగా కృషి కేసిన సి.ఐ చొప్పదండి ఎ. ప్రదీప్ కుమార్ , చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి, ఏ.ఎస్. ఐ ఫసియుద్దీన్ పోలీస్ కానిస్టేబుల్స్ అనిల్ కుమార్, సృజన్, భార్గవ్, అరవింద్ లను కరీంనగర్ రూరల్ ఏ. సి. పి జి. విజయ కుమార్ ప్రత్యేకంగా అభినందించినారు.

### మతిస్థిమితం లేని వ్యక్తి దాడిలో
# వృద్ధురాలు మృతి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:
జగిత్యాల మండలం రూరల్ హైదర్పల్లి గ్రామానికి చెందిన వంగ రాజవ్వ అనే వృద్ధురాలు, తన మనవరాలైన గోనేపల్లి మమత ఇంట్లో ఉండగా, అదే గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని గోనేపల్లి అనిల్ కర్రతో ఆమెపై దాడి చేయడంతో తలకు, ఛాతికి బలమైన గాయాలు అవడంతో వంగ రాజవ్వ ను జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 2025 డిసెంబర్ 28 రాత్రి 9 గంటలకు మరణించింది మృతురాలి కొడుకు వంగ లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సమీప జిల్లాల్లోనే టెట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## టి ఆర్ టి ఎఫ్ డిమాండ్

కథలాపూర్ ప్రభాతవార్త

రాష్ట్రంలో నిర్వహించనున్న టెట్ పరీక్ష ల కు ఈసంవత్సరం పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరగుచున్నారు పరీక్ష కేంద్రాలను 300కి మీ పైచిలుకు సుదూర ప్రాంతంలో కేటాయించడం వల్ల తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని. సమీప జిల్లాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి ఇబ్బందులను తొలగించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బీతి సాయి కృష్ణ సోమవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలను సుదూర ప్రాంతాల్లో కేటాయించడం వల్ల ఉపా ధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదురు అవుతాయని పేర్కొన్నారు. మెజారిటీ ఉపాధ్యాయులకు ఖమ్మం, హైదరాబాద్ తదితర సుదూర ప్రాంతాల్లో పరీక్ష కేంద్రాలు కేటాయించడం వల్ల వారు వ్యయప్రయాసలకు గురవుతారని అన్నారు. జనవరి 3 నుంచి 20 వరకు జరిగే టెట్ పరీక్షలకు ఈసారి సుమారు 70వేలకు పైగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు హాజరవుతున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇబ్బంది అవుతుందని, వాహనాల్లో అక్కడికి చేరుకోవడం, ఒకరోజు ముందుగానే వసతి ఏర్పాటు చేసుకోవడం భారంగా అవుతుందని అన్నారు. ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని తక్షణమే సమీప జిల్లాల్లోనే లేదా ఉమ్మడి జిల్లాల్లోనే పరీక్ష కేంద్రాలు కేటాయించేలా పాఠశాల విద్యా శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా పరీక్షలు రాసే ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.






# నూతన సర్పంచులను సన్మానించిన నాయకులు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలో ఈ మధ్యనే జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన కల్లూర్ గ్రామ సర్పంచ్ లత రమేష్, సర్పరాజ్ పూర్ గ్రామ సర్పంచ్ నత్తి రాజ్ కుమార్, వెంకటపూర్ గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ లను మున్నూరు కాపు సంఘం, ప్రజాసంఘాల జేఏసీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజల విశ్వాసాన్ని జయించాలని ప్రభుత్వ పెద్దల సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి, గ్రామలను అభివృద్ధి చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి, జేఏసీ ఉపాధ్యక్షుడు రేగుల మోహన్ ఆశాభావం వ్యక్తంచేశారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి

మేడిపల్లి / భీమారం, ప్రభాతవార్త:



ఆంగ్ల నూతన సంవత్సరాన్ని ప్రజలందరూ ఆనందంగా, శాంతియుతంగా జరుపుకోవాలని మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆయన, వేడుకల సందర్భంగా ఎవ్వరూ చట్టాన్ని ఉల్లంఘించే విధంగా ప్రవర్తించరాదని స్పష్టం చేశారు.ప్రత్యేకంగా యువత తాగి వాహనాలు నడపడం, రోడ్లపై న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పేరుతో గొడవలు చేయడం, అల్లర్లు సృష్టించడం నిషేధమని హెచ్చరించారు. నూతన సంవత్సరం అర్ధరాత్రి వేళ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేస్తున్నామని, మండలాల్లోని ముఖ్య ప్రాంతాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజలు, ముఖ్యంగా యువత పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించి నూతన సంవత్సరాన్ని సుఖశాంతులతో ప్రారంభించాలని కోరారు.

# బీమా పథకాలతో ప్రతి కుటుంబానికి ఆసరా

## కెడిసిసి బ్యాంక్ మేనేజర్ దుమ్మని లక్ష్మణ్

మేడిపల్లి, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకాలతో ప్రతీ కుటుంబానికి ధీమా లభిస్తుందని కెడిసిసి బ్యాంక్ మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ అన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన తొపారపు గంగా నర్సయ్య గుండె పోటు తో మరణించగా , అతని పేరిట మంజూరైన రూ.2 లక్షల విలువ గల చెక్కును అతని భార్య లావణ్యకు మేనేజర్ అందజేశారు. సహకార బ్యాంకు యందు సేవింగ్ ఖాతా కలిగిన ప్రతీ ఒక్కరు ప్రధానమంత్రీ భీమా యోజన, జీవనజ్యోతి పథకాలకు ఇన్స్యూరెన్స్ తీసుకుంటే ఆ కుటుంబాలకు కష్టకాలంలో ఇన్స్యూరెన్స్ వల్ల ధీమా కలుగుతుందని అన్నారు. మా బ్యాంక్ యందు సేవింగ్ ఖాతా కలిగిన ప్రతీ ఒక్కరు తమ ఖాతాలో తగు బ్యాలన్స్ నిర్వహణ చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరు ప్రధాన మంత్రి బీమా యోజన పథకానికి రూ.436, జీవనజ్యోతి పథకానికి రూ.20 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.4 లక్షలు, సహజ మరణం చెందితే రూ.2 లక్షలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రజిత, డి.ఇ అంజయ్య, పాక్స్ సీఈఓ తొర్తి గోపి, సిబ్బంది పాల్గొన్నారు.



# 252 జి.వో రద్దు చేయాలి

## వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

## ఉమ్మడి మేడిపల్లి మండల వర్కింగ్ జర్నలిస్టుల సంఘం డిమాండ్

భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 252 జి.వో వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని, ఈ జి.వోను తక్షణమే సవరించి పాత విధానాన్ని అమలు చేయాలని ఉమ్మడి మేడిపల్లి మండల వర్కింగ్ జర్నలిస్టుల సంఘం డిమాండ్ చేసింది. రెండు సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీకి రూపొందించిన 252 జి.వో చిన్న, మధ్య తరగతి పత్రికల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులను పూర్తిగా నిరాశకు గురి చేస్తోందని సంఘ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జివో అమలులోకి వస్తే గతంతో పోలిస్తే అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య గణనీయంగా తగ్గి, వందలాది మంది జర్నలిస్టులు అర్హత కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ విషయమై మేడిపల్లి తహసిల్దార్ కూ వినతిపత్రం సమర్పించిన సంఘ నాయకులు, పత్రిక రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. జర్నలిస్టుల జీవన భద్రత, వృత్తి గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి 252 జి.వోను సవరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏదులాపురం దయాకర్, ఉపాధ్యక్షులు, ఆంజనేయులు, ప్రవీణ్, కార్యదర్శి ప్రేమ్ కుమార్, రహీం, కోశాధికారి అశోక్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు లక్షి ్మపతి, వజ్ర లింగం, రమేష్, రఫీ, అనిల్, చిరంజీవి, గంగా నరసయ్య, వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, సర్పంచ్ దాసులకు పద్మశాలీల సన్మానం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో సోమవారం జడ్పీ మాజీ చేర్మెన్ తుల ఉమ సర్పంచ్ మకిలి దాస్ లకు పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికి అందుబాటులో వుండే నాయకుడు, ప్రజా సమస్యల పరష్కారంలో ముందుండే వ్యక్తి సర్పంచు కావడం ఆనందంగా ఉందన్నారు. యువకుడు చిన్ వయసులోనే ఉపసర్పంచ్ గా గెలిచిన తోపారపు అర్జున్, వార్డ్ సభ్యులకు పూలమాలలు, శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మ్యాకల రాజేశం, ఉపాధ్యక్షులు దీకొండ గంగాధర్, కార్యదర్శి రాంపల్లి మురళి, కోశాధికారి మ్యాకల కిషోర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పైడిమడుగు గ్రామంలో సమస్యలపై సర్పంచ్‌కు వినతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు సమస్యలను గ్రామ ప్రజలు, పైడిమడుగు యువజన విభాగం సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాభివృద్ధికి ఆటంకంగా మారిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ బడుగు భూమేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా సరైన వీధి దీపాల సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో వెలుతురు లేక ప్రమాదాలకు ఆస్కారం ఉందని పేర్కొన్నారు. గ్రామంలోని స్మశాన వాటికకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతినడంతో అంత్యక్రియల సమయంలో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ



రోడ్డును తక్షణమే మరమ్మతులు చేయాలని కోరారు. గ్రామంలో రోజూ ఏర్పడుతున్న చెత్తను సక్రమంగా తొలగించకపోవడంతో పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. చెత్త నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పాడుబడిన ఇళ్లు ప్రమాదకరంగా మారాయని, వాటిని తొలగించి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారని తెలిపారు.

# భూ వివాదంలో వృద్ధుడు మృతి.. గ్రామంలో కలకలం

## ఘటన స్థలాన్ని పరిశీలించిన డిసిపి, ఏసిపి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో భూమి సరిహద్దు గెట్టు వివాదం ఘోరానికి దారి తీసింది పొలంలో పని చేస్తుండగా పక్క భూమి యజమాని దాడి చేయడంతో ఆది రాజయ్య 78 ఏళ్ల వృద్ధ రైతు అక్కడికక్కడే మృతి చెందాడు ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది కరీంనగర్ జిల్లా తీగలగుట్టపల్లి నివాసురాలు వోడ్నాల లావణ్య భర్త ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి తన తండ్రి ఆది రాజయ్య (78) కనగర్తి గ్రామంలోని తన ఇంటిలో ఒంటరిగా నివసిస్తూ వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు ఆయన భూమికి ఆనుకుని ఉన్న భూమి యజమాని ఐలయ్య తో గెట్టు విషయమై గత కొన్నేళ్లుగా వివాదాలు జరుగుతున్నాయి. ఈ వివాదంపై పలుమార్లు కుల పెద్దల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. గత నెలలో పొలంలో గడ్డిని కాల్చిన సమయంలో వచ్చిన వేడి కారణంగా పక్క భూమిలోని కంది పంట కొంత దెబ్బతినడంతో వివాదం మరింత ముదిరింది ఈ పాత గొడవలను మనసులో పెట్టుకున్న ఐలయ్య ఆది రాజయ్యను చంపుతానని బెదిరింపులు కూడా చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.



సోమవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఆది రాజయ్య తన పొలంలో ఇద్దరు కూలీలతో కలిసి పని చేయిస్తున్నాడు అదే సమయంలో ఐలయ్య వచ్చి గెట్టు వద్ద ఉన్న హద్దు రాయిని పీకేశాడు ఎందుకు హద్దు రాయిని పీకేశావని అడగగా ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతరం ఐలయ్య ఆది రాజయ్యను దూషిస్తూ చేతులతో పిడిగుద్దులు గుద్దాడు, కాళ్లతో తన్నాడు పొలం బురదలో పడేసి తొక్కడంతో ముక్కు-నోరు మూసుకుపోయి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు నిందితుడిని అదుపులోకి తీసుకుని పూర్తి విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు ఈ ఘటన స్థలాన్ని పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి ఏసిపి గజ్జి కృష్ణ పరిశీలించి పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ ను కేసు వివరాలను తెలుసుకున్నారు

## పెరిక కుల సంఘం మంథని మండల అధ్యక్షులుగా తమిశెట్టి రమేష్ వర్మ

ముత్తారం, ప్రభాతవార్త:



పెరిక కుల సంఘం మంథని మండల అధ్యక్షులుగా మైదుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తమిశెట్టి రవి (రమేష్ వర్మ) నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం శెట్టి ముత్తయ్య ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పెరిక కులస్తులు ఎదురుకుంటున్న సమస్యలపై, అభివృద్ధిపై నిరంతరం స్పందిస్తూ కుల బాంధవుల సంక్షేమం కోసం జిల్లా కమిటీతో కలిసి చురుకుగా పని చేయాలని ముత్తయ్య సూచించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కరుసు ప్రభాకర్ వర్మకి, రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం శెట్టి ముత్తయ్యకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రే సురేందర్‌కు, జిల్లా అధ్యక్షులు గోవిందుల ఆనంద్‌కు, జిల్లా ఉపాధ్యక్షులు అల్లం తిరుపతికి, సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చీకోటి సంతోష్ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై విద్యార్థులకు, స్టాఫ్‌కు సోమవారం అవగాహన కల్పించారు. డాక్టర్ నాగార్జున, డాక్టర్ రాజేశ్వరీ సిపిఆర్‌పై అవగాహన కల్పించి, విద్యార్థులకు స్వయంగా చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ వంశీకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర చారి, శంకరయ్య, తాటికొండ శ్యాం, కుమారస్వామి, మానస, జి.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సావన్ రావు, మాణిక్యం తదితరులున్నారు.

## కుటుంబ సమేతంగా బీమన్నను దర్శించుకున్న ఆస్ట్రేలియా ఎంపీ అభ్యర్థి

వేములవాడ, ప్రభాతవార్త:




సౌత్ ఆస్ట్రేలియాలో లిబరల్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న హనుమకొండ జిల్లా పరకాల మండలం రామకృష్ణాపూర్‌కు చెందిన యారాల ఆదిరెడ్డి సతీమణి యారాల హరిత కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరితకు ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాబోయే మార్చిలో ఆస్ట్రేలియా పార్లమెంట్‌కు ఎన్నిక కావాలని తమ ఇలవేల్పు రాజన్నను వేడుకున్నట్లు తెలిపారు.

## రాజన్న భీమన్న ఆలయాల్లో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 5గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. 40వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కస్తూరి బా విద్యాలయానికి స్వచ్ఛ అవార్డు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని కస్తూరిబా బాలికల విద్యాలయానికి ఏవం విద్యాలయ రేటింగులో జిల్లాస్థాయి గుర్తింపు పొంది రాష్ట్రస్థాయికి నామినేట్ కాగా స్వచ్ఛ పాఠశాల అవార్డు ను ప్రత్యేక అధికారి స్వప్న కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో స్వచ్ఛత అంశంలో ఉత్తమ పనితీరు కనబరిచిన మండలంలోని భూపతిపూర్ లో గల కస్తూరిబా విద్యాలయానికి అవార్డు దక్కగా అవార్డుతోపాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. త్రాగునీటి వసతి, మరుగు దొడ్లు మూత్రశాలల నిర్వహణ, విద్యార్థులు పడుకోవడానికి సౌకర్యాలు, పాఠశాల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థుల ప్రవర్తన అవగాహన, మిషన్ లైఫ్ కార్యక్రమాలు ఏకో క్లబ్ గ్రీన్ క్లబ్బు మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన అంశాలను పరిశీలించి స్వచ్ఛ పాఠశాలలను ఎంపిక చేశారు.

## జిఎంను కలిసిన సర్పంచ్

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌ను రామగిరి మండలం ముస్త్యాల గ్రామ సర్పంచ్ సుంకరి మహేందర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిఎంకు సర్పంచ్ మహేందర్, ఉపసర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణతోపాటు వార్డు సభ్యులు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. గ్రామంలో ఐకెపి ఏర్పాటుకు స్థలం, పుష్కర ఘాటు, వీధిలైట్లు, స్మశాన వాటికకు రహదారి తదితర గ్రామంలోని మౌలిక వసతులు కల్పించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని జిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు విజయ్, సందీప్, శ్రీనివాస్, శారద, నరసయ్య, కనకతారా తదితరులున్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర దుకాణాలకు వేలం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

మిర్జంపేట గ్రామంలో ఈనెల 30 న మంగళవారం ఉదయం 9 గంటలకు జాతరలో దుకాణాల నిర్వహించుటకు వేలం పాట పాడనున్నట్లు సర్పంచ్ శైలజ సదానందం జాతర కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. టెంకాయలు లడ్డు ప్రసాదం కోళ్లు మద్యం దుకాణాలు బెల్లం షాపులు వేలం వేయనన్నట్లు వారు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వేలం సమయానికి చేరుకొని వేలం పాటలో పాల్గొనవలసిందిగా కోరారు

## కేటీఆర్ ను కలిసిన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శేఖర్ రెడ్డి

నూతన సర్పంచులకు విషెస్ తెలిపిన కేటీఆర్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తంగళ్ళపల్లి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పూర్మాని రాజశేఖర్ రెడ్డి హైదరాబాదులోని నందిని నగర్ నివాసంలో మండల సర్పంచులతోమర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా నూతన సర్పంచులను కేటీఆర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 11వ ప్యాకేజీ కాల్వ ల్యాండ్ ఆక్వేషన్, పెండింగ్ పనుల కోసం మండల సర్పంచులు కేటీఆర్ కు వినతి పత్రం ద్వారా విన్నవించగా సంబంధిత మంత్రులు, అధికారులతో మాట్లాడి కాల్వ పనులు పూర్తయ్యేలా చూస్తానని సర్పంచులకు కేటీఆర్ హామీ ఇచ్చారు. కాల్వ పనులు పూర్తయితే చిన్న లింగాపూర్, బాలమల్లు పల్లె, బస్వాపూర్, సారంపల్లి తదితర చుట్టుపక్కల గ్రామాల రైతుల కష్టాలు తీరుతాయని కేటీఆర్ కు సర్పంచులు తెలిపారు. కేటీఆర్ ను కలిసిన వారిలో మండల సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి బాలసాని పరుశరాములు, మండల సర్పంచులు, జిల్లా సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ అంజయ్య, మోతే మహేష్ తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి అండర్14 ఖో ఖో క్రీడలో గౌతమి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన ఖో ఖోఅండర్14 లో కొమ్ముల గౌతమి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో7వ తరగతి చదువుతున్న గౌతమి జగిత్యాల జిల్లా కథలాపూర్ లోజరిగిన పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## జిల్లా పంచాయతీ అధికారిని కలిసిన సర్పంచ్

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమా రస్వామి సోమవారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై డిపిఓ కు వివరించారు. నూతన సర్పంచిగా రేండ్ల శారద ఎన్నికవ్వడం పట్ల డిపిఓ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిజాయితీతో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు అందజేయాలి

బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల హన్మండ్లు యాదవ్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఉత్తమ అవార్డులను అందజేయాలని మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల హన్మండ్లు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ పనిచేస్తున్న కాంతయ్య నిజాయితీ, చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్నా గాని ప్రభుత్వం గుర్తించకపోవడం విడ్డూరం అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి నిజాయితీ, నిబద్ధతగల ఆర్ఐ కాంతయ్యను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేయాలని కోరారు. రానున్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగ అవార్డు అందజేయాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ సమావేశంలో కమ్మర్పల్లి మాజీ ఎంపీపీ అంజమ్మ, సీనియర్ నాయకులు ఎండి రైస్, పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంఘ గంగాధర్, నాయకులు ముఖీమ్, ప్రతాప్, పొన్నాల ఎల్లేష్, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్లో ప్రసంగించిన విద్యార్థిని సన్మానించిన జ్ఞానోదయ కాలేజీ బృందం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పార్లమెంట్లో ప్రసంగించిన విద్యార్థిని జ్ఞానోదయ కాలేజీ బృందం పట్టణంలోని సోమవారం జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థిని గట్టడి వర్షిత ను సన్మానించారు ఈనెల 25న పార్లమెంటులో ప్రసంగించే అవకాశం కల్పించడంతో పార్లమెంట్లో వివిధ రాష్ట్రాల నుండి 36 మంది విద్యార్థులు ఆహ్వానం అందగా అందులో మెట్పల్లి నుండి గట్టడి వర్షితను జ్ఞానోదయ కాలేజీలో విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల కరస్పాండెంట్ ఇల్లందుల శ్రీనివాస్ ఘనంగా సన్మానిచ్చారు. అనంతరం కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 25.వ తేదీన మాజీ ప్రధాని వాజ్ పాయి,పండిత్ మదన్ మోహన్ మాలవ్య జయంతి సందర్భంగా భారత దేశంలో వివిధ రాష్ట్రాల నుండి 36 మంది విద్యార్థులకు ఆహ్వానం దక్కింది అందులో 13 మందికి ప్రసంగించే అవకాశం కల్పించరు. అందులో మెట్పల్లి కి చెందిన గట్టడి వర్షితకు దక్కడం సంతోషకరమని ఈ సందర్భంగా మెట్పల్లి ప్రాంతానికి ఇంతటి పేరు తెచ్చిన సందర్భంగా వారిని శాలువా పూలమాలలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 2006 2007 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది, 18 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఒకే వేదికపై కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, అప్పుడు చదువు చెప్పిన గురువులను సన్మానించారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాసారపు నరేష్, సుమన్, పందిరి సురేష్, గడ్డం వంశి, జలంధర్, అటుకుల మైపాల్, బాబు, శేఖర్, భాగ్య, గీత, శ్రీలత, రేణుక, నాగ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత పశు వైద్య శిబిరం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో ఉచిత పశు వైద్య శిబిరం పశు వైద్య అధికారి గంగా ప్రసాద్,రవి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా గొర్రెలు, మేకలలో నట్టలు నివారించుటకు గొర్రెలు, మేకలకు ముందస్తు డోసు మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ వేసి ప్రారం భించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ సంగ గంగా రాజం ఉమ్మడి నారాయణ, కంటె నర్సయ్య, అప్పాల మల్లేష్, దాసరి మహేష్, వార్డు సభ్యులు ముష్కరి రమేష్, అరికుప్పల చిన్న రాజం,కొంపెల్లి రాకేష్, కాషవత్తుల గంగారెడ్డి, అల్లె చంద్రయ్య, కదుర్కపు రాజేందర్,ముత్యాల గంగా రాజం, మొరపు గంగా రాజం, ఎనుగంటి నరేష్, శనిగారపు నరేష్, ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ స్థానాల్లో బహుజన గెలుపు

-- సామాజిక మార్పుకు ఇదే నాంది! -- తిరుపతయ్య



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బహుజనులు విజయం సాధించడం సామాజిక మార్పుకు ఇదే నాంది అని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని హుజురాబాద్ క్లబ్ లో పంచాయతీ ఎన్నికల్లో మండలంలో గెలిచిన సర్పంచులకు, ఉప సర్పంచులకు బిసి ప్రజాస్వామిక ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ అనాదిగా సమాజంలో రిజర్వేషన్లలో మాత్రమే బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు పోటీ చేయాలనే ఆలోచన ఉండేదని, దాన్ని మార్చివేసి ఈసారి పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బహుజనులు విజయం సాధించారని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం బిసి ఉద్యమం బాగా ఊపొందుతుందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోవడం వల్ల చాలా మందికి అవకాశాలు రాలేదని అన్నారు. కానీ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేయడానికి బహుజనులు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. హుజురాబాద్ మండలంలో 20 స్థానాలకు గాను 15 స్థానాలు బహుజనులు విజయం సాధించడం అభినందనీయమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం తప్పనిసరిగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. న్యాయవాది ముక్కెర రాజు మాట్లాడుతూ జనరల్ స్థానాల్లో విజయం సాధించిన అభ్యర్థులు తమ పరిపాలన సామర్థ్యం ద్వారా ప్రజల మన్ననలను పొందాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ జనరల్ స్థానాల్లో విజయం సాధించిన బహుజనులు అభినందనీయులని, వారి తెగువ చూసి త్వరలో జరిగే ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో ఎక్కువ శాతం బహుజనులు పోటీకి ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇటీవల విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రజాస్వామిక ఉద్యమ వేదిక కన్వీనర్ సాదుల రవీందర్ బాబు, భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకట్రాజం, గాలిబు అమరేందర్, వనజ పటేల్, వేల్పుల రత్నం, ఖాలీద్ హుస్సేన్, ప్రశాంత్ గౌడ్, రామంచ భరత్, పాక సతీష్, వేల్పుల ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, డిష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## వీధి కుక్కల బెడద తీరుస్తాం


సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి పట్టణంలో వీధి కుక్కల బెడదను తీరుస్తామని బల్దియా సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ పేర్కొన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ మాట్లాడుతూ... కమిషనర్ మోహన్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని పలు వార్డులలో ఎనిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ద్వారా వీధి కుక్కలను పట్టడాన్ని ప్రారంభించామని తెలిపారు. అనంతరం పట్టుకున్న వీధి కుక్కలను ఎనిమల్ హెల్త్ సెంటర్ కు తరలించి ఆపరేషన్ చేసి వదిలిపెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సిబ్బంది ముజీబ్, నరేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ ను సన్మానించిన ఉపాధ్యాయులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



వర్షకొండ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పొనకంటి వెంకట్, ఉప సర్పంచ్ తుమ్మల జయ సామిళ్ లను వర్షకొండ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు అచ్చ విజయభాస్కర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధి పతంలో కొనసాగాలని కోరారు.

## మల్లాపూర్ అభివృద్ధికి సహకరించండి : సర్పంచ్ లక్ష్మణ్.

మల్లాపూర్,ప్రభాతవార్త:

మల్లాపూర్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ అన్నారు.మల్లాపూర్ మండల కేంద్రంలో సోమవారం పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక కు సంబంధించిన బోరు బావి గత రెండు సంవత్సరాలుగా పని చేయడం లేదు అని బోరుబావిని రిపేరు చేయించినారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,కార్యదర్శి శ్రీనివాస్,వార్డు సభ్యులు ముష్కరి రమేష్,అరికుప్పల చిన్న రాజం,భుక్యా శేఖర్,కొంపెల్లి రాకేష్, కాషవత్తుల గంగారెడ్డి, అల్లె చంద్రయ్య,కదుర్కపు రాజేందర్,ముత్యాల గంగా రాజం, మొరపు గంగా రాజం, ఎనుగంటి నరేష్, శనిగారపు నరేష్,ఎం.డి షబ్బీర్,ఉప్పులూటి రాజం, ముద్దం శ్రావణ్,ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు

### -జిల్లాలో ఎరువుల కొరత లేదు
### -ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉందని సూచించారు. కనీస సదుపాయాలు కల్పించాలని తెలిపారు. జిల్లాలో యాసంగి సాగు కోసం మొత్తం 21 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటి దాకా 10 వేల 991 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని వెల్లడించారు. మిగతా కావాల్సిన ఎరువులు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రైవేట్ డీలర్లు 223, పీసీసీఎస్ షాపులు 54, డీసీఎంఎస్ 16, ఏఆర్ ఎస్ కే 13 ఎరువుల షాపులు ఉన్నాయని వెల్లడించారు. అన్ని షాప్ లలో రోజూ ఉదయం ఆరు గంటల నుంచి విక్రయాలు మొదలు పెట్టాలని, ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.



# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు బండి చైతన్య గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు చైతన్య మాట్లాడుతూ మంగళవారం రోజు ఉదయం 5 గంటల నుండి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నూతన అధ్యక్షులు బండి చైతన్య, ఉపాధ్యక్షులు ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,కోడం రమేష్,బత్తిని మల్లేశం, సామల గణేష్,సామల రమేష్,ప్రధాన కార్యదర్శి రాపెల్లి ఆనందం, కోశాధికారులు సుద్దాల కరుణాకర్,ఆసాని లక్ష్మారెడ్డి,సంయుక్త కార్యదర్శిగా మచ్చ విజయ్,క్యారం జగత్,సాంస్కృతికార్యదర్శులుపడిగల రాజు,జూకంటి శివశంకర్,ప్రచార కార్యదర్శులు చెన్నమనేని ప్రశాంత్,ఎడమల శ్రీధర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు ఎడమల బాల్ రెడ్డి,రంగు అంజయ్య,కొండన్నపేట ఆంజనేయులు,జిందం సంతోష్,దొందడి రమేష్, విశ్వనాథుల రమేష్, పరికిపండ్ల రమేష్ లు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## నట్టల నివారణ మందుల పంపిణీ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పి.పి.ఆర్ ఇంజెక్షన్ కూడా జీవాల కు రైతులు,గొర్రెల కాపరులు వేయిస్తే దొబ్బ రోగం రాకుండా జీవాలు ఆరోగ్యంగా ఉంటాయని మండల అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్,పశు వైద్య అధికారి డాక్టర్ మోనిక,సిబ్బంది శ్రీనివాస్,రాజశేఖర్, యాదవ సంఘం అధ్యక్షుడు సాయిరాం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### -బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం చౌరస్తాలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ కు బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణం చేసిన మాట్లాడుతూ సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలోని రగుడు చౌరస్తా కలెక్టర్ కార్యాలయ కమాన్ ఎదుట బైపాస్ కూడలి లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహమును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వినయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన సర్పంచ్‌కు ఆత్మీయ సత్కారం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి గాథగోని సాగర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పూర్ణిమ,ఉపాధ్యాయులు సర్పంచ్ సాగర్ కు ఆత్మీయ సత్కారం చేశారు.ఈ సందర్భంగా మా పాఠశాలలో చదువుకున్న విద్యార్థి సాగర్ మండపల్లి గ్రామానికి సర్పంచ్ కావడం సంతోషంగా ఉందని కరస్పాండెంట్ శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఆశ వర్కర్లు మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారన్న ముందస్తు సమాచారం మేరకు గంభీరావుపేట మండలంలోని ఆశా వర్కర్లు, మాజీ సర్పంచ్ లను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ఆశా వర్కర్లు, మాజీ సర్పంచ్ లు తరలి వెళ్లకుండా వారిని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఆశా వర్కర్లు స్వప్న, స్వరూప, అరుణ, పద్మ, తోపాటు మాజీ సర్పంచులు ఏనుగు కేశవరావు, ఎడబోయిన రాజు, దోమకొండ ఎల్లంలు ఉన్నారు.



## ఆదర్శ మండల సమాఖ్య ఆధ్వర్యంలో సర్పంచ్‌కు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని వల్లంపట్ల గ్రామ నూతన పాలక వర్గాన్ని ఆదర్శ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.సర్పంచ్ నేరెళ్ల విజయ్ తోపాటు వార్డు సభ్యులను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షులు కట్ట సౌమ్య,ఉప సర్పంచ్ వంశీ,వార్డు సభ్యులు,మహిళలు ఉన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని వల్లంపట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం సైకిళ్ళు అందజేశారు.కేంద్ర సాయ మంత్రి బండి సంజయ్ చొరవతో 36 మంది విద్యార్థులకు గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చదువు పై విద్యార్థులు నిరక్ష్యం చేయవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు దూస గోవర్ధన్,ఉపాధ్యాయులు,గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల అరెస్ట్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఆశా కార్యకర్తలను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు.అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఆరంభమైన దృష్ట్యా ఎలాంటి ముట్టడి కార్యక్రమం లేకున్నా ముందు జాగ్రత్తగా అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించినట్లు యూనియన్ అధ్యక్షురాలు శాంత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ మండల కార్యదర్శి తడుకపెల్లి అరుణ,సావనపెల్లి లక్ష్మి, మంజుల,లక్ష్మి,శ్యామల, పద్మ,మమత, భారతి మరియు వివిధ గ్రామాల ఆశావర్కర్లు ఉన్నారు.

# ఫేస్ బుక్ మిత్రుల సాయంతో 56 మంది విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

## 13 మంది తుంగూరు విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

బీర్ పూర్ ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన 13 మంది నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు ఫేస్బుక్ మిత్రుల ద్వారా రేణికుంట రమేష్ ఆధ్వర్యంలో సైకిళ్ళ పంపిణీ చేశారు. సైకిళ్ల పంపిణీ కోసం సాయం అందించాలని కోరుతూ ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ చేసిన ఫేస్ బుక్ పోస్ట్ కు దాతలు స్పందించి 2.71 లక్షలు విరాళాలు అందించగా వాటితో 56 మంది విద్యార్థిని విద్యార్థులకు సోమవారం సైకిళ్ళ ను పంపిణీ చేశారు. ధర్మపురి, బీరుపూర్ మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక టీటీడీ అతిథి గృహంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ హాజరై సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాన్ని నిరుపేదలకు సాయం అందించేందుకు ఉపయోగించడం అభినందనీయమని, సైకిళ్లు తీసుకున్న విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఫేస్ బుక్ పోస్టుకు స్పందించి గత పది సంవత్సరాలుగా దాతలు సహాయం అందించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. తమ పోలీసు శాఖ పక్షాన మరో ఇరువురి పేద విద్యార్థులకు సాయం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి హాజరైన దేవస్థానం ఈవో శ్రీనివాస్ తన వంతు ఒక విద్యార్థికి సైకిల్ ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రాం నరసింహారెడ్డి , ఎస్సై మహేష్, ఎంఈఓ సీతలక్ష్మి ్ర, మరియు బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సంధ్యారాణి, పిడి లక్ష్మణ్, అడేపు వెంకటేష్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# పేదలకు వస్త్రాల దానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తమ తల్లిదండ్రులు పుప్పాల నారాయణ పటేల్, పుప్పాల అనసూయల వర్ధంతుల సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో వారి కుమారులు హరి అశోక్ కుమార్, పుప్పాల నర్సింగా రావు, పుప్పాల కిషోర్ కుమార్ లు 22 మంది పేదలకు వస్త్రాల, బ్లాంకెట్ల , స్వెట్టర్ల దానం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్, టీ బీసీ జేఏసీ అధ్యక్షుడు, తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జెనెరల్ హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ తల్లిదండ్రుల సంస్మరణార్థం పేదలకు వస్త్ర, బ్లాంకెట్ల, స్వెట్టర్ల దానాలు చేస్తున్నామన్నారు.

# సర్పంచులు సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

రాయికల్ ప్రభాతవార్త:



ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను రాయికల్ మండల, పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పార్టీల కతీతంగా గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజలకు సేవలందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్, మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేష్, నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, కొడి పెల్లి ఆంజనేయులు, కడకుంట్ల నరేష్, బొమ్మ కంటి నవీన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు స్వామి రెడ్డి, మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాకేష్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ షాకీర్, రాజశేఖర్, గంగాధర్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ జలపతి, అసెంబ్లీ ఉపాధ్యక్షులు రాజీవ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు, మండల్ యూత్ ఉపాధ్యక్షులు సాగర్, సంతోష్, సుధాకర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు చేపట్టే కార్యక్రమాలపై పూర్తి సహకారం

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నూతన కార్యవర్గం చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సహకారం ఉంటుందని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గారు ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవన్ రెడ్డి , ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర అనన్యసాధ్యమని, సమాజానికి దిక్సూచిలా నిలిచే జర్నలిస్టులు వృత్తి నైతిక విలువలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా స్థానిక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువచ్చే జిల్లా, మండల స్థాయి జర్నలిస్టుల సేవలు మరువలేనివని ఆయన అన్నారు. జర్నలిస్టుల ఐక్యత బలపడినప్పుడే వృత్తి పరమైన హక్కులు, గౌరవం కాపాడబడతాయని జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రెస్ క్లబ్ వేదికగా జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, అలాంటి ప్రయత్నాలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నూతన కార్యవర్గం సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేస్తూ జగిత్యాల జిల్లాలో మీడియాకు మరింత గౌరవం తీసుకువస్తుందని ఆకాంక్షి ంచారు. ఈ భేటీలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారి ఆశీస్సులు లభించడం తమకు మరింత ప్రోత్సాహాన్ని కలిగించిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, ఐక్యత, వృత్తి పరమైన భద్రత అంశాలపై ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ మాట్లాడుతూ, టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉపయోగపడే కార్యక్రమాలు, సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, మరియు శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ( కడార్ల రంజిత్,)సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గంటే మహేష్ పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామ మహేష్, వాసం రఘు, ఎండి సాబిర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ ఈ సమావేశానికి హాజరయ్యారు. జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ, ప్రజల గొంతుకగా నిలవడమే ప్రెస్ క్లబ్ లక్ష్యమని వారు పేర్కొన్నారు. చివరగా నూతన కార్యవర్గం చేపట్టే కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని జీవన్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం జర్నలిస్టుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

# శుక్ల పక్షం లో వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి అని పిలుస్తారు




డాక్టర్ గుండి శ్రీనివాస్ శర్మ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

మార్గశిర మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే అనగా శుక్ల పక్షం లో వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి అని పిలుస్తారని డాక్టర్ గుండి శ్రీనివాస్ శర్మ తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం విశేషాలపై ఆయన మాట్లాడుతూ భగవంతున్ని "ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకోవాలనీ ఇలా దర్శించుకున్న వారికి పునర్జన్మ ఉండదని కేవలం మోక్ష దాయకమే, అని అందుకే దీనికి"మోక్షదా ఏకాదశి "అని కూడా పిలుస్తారన్నారు. వైకుంఠ వాకిళ్లు తెరుచుకునే పర్వదినం రోజున శ్రీ మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో కలిసి భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తారన్నారు. సంవత్సరంలో 24 ఏకాదశులు వస్తాయని, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే మాసం (మార్గం) కాబట్టి ఈ ఏకాదశికి అంత ప్రాముఖ్యత. వైకుంఠ ఏకాదశి రోజున బ్రాహ్మీ ముహూర్తంలో నిద్రలేచి స్నానాదులు పూర్తి చేసి భక్తి శ్రద్ధలతో వైష్ణవాలయాలను దర్శించుకోవలన్నారు., శ్రీమహావిష్ణువును ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుంటే ఆయన అనుగ్రహంతో సకల శుభాలు కలుగుతాయన్నారు. ఈరోజు ఎవరైతే ఉపవాసం ఉండి శ్రీ మహావిష్ణువును ఆరాధిస్తారో, ఉత్తర ద్వారం దర్శనం అనంతరం విష్ణు సహస్రనామ పారాయణం చేస్తారో సకల పాపాలు తొలగిపోతాయి భగవంతుని అనుగ్రహం వల్ల మోక్షానికి మార్గం సుగమం అవుతుందన్నారుఏకాదశి అనగా పదకొండు పంచ కర్మేంద్రియాలు, పంచ జ్ఞానేంద్రియాలు, మనసుతో కలిసి పదకొండు, అనగా ఈ పదకొండును అదుపులో ఉంచుకొని వాటిపై నియంత్రణ సాధిస్తూ ఏకాదశి దీక్షను చేయడమే ఈ ఏకాదశి వ్రతం యొక్క అంతరార్థం అన్నారు

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈరోజు ఉదయం 5 నుండి స్వామివారి వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం ఏర్పాట్లు ఉంటాయి. ప్రతి సంవత్సరం వలే నిర్వహించే ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ ఈవో, ఆలయ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వైకుంఠ ద్వారం గుండా శ్రీ స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం ఉదయం నుండి ప్రారంభమవుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని అన్ని రకాల ఏర్పాట్లు దేవస్థానం అలంకారణలు వైకుంఠ ద్వార అలంకారణను అద్భుతంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# రేణికుంట లో నట్టల నివారణ మందులు పంపిణి...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామం లో



సోమవారం సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో గొర్రెల, మేకలకు నట్టల నివారణకు మందులను పంపిణి చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను గొర్రెల మేకల పెంపకందారులు వినియోగించుకొని గొర్రెల, మేకల పెంపకం లో పూరోగతి సాధించాలన్నారు. కార్యక్రమం లో పశు వైద్యాధికారి డా. సురేందర్ రెడ్డి, సిబ్బంది కరుణాకర్, వార్డు సభ్యులు బోయిని శంకరయ్య మొయిజ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## హుస్నాబాద్ సురక్ష హాస్పిటల్ ఉచిత వైద్య పరీక్షలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి ఆధ్వర్యంలో సుందరగిరిలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరంలో భాగంగా హుస్నాబాద్ సురక్ష హాస్పిటల్ వారిచే సుందరగిరి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది




తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ జంగ శిరీషరమణారెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులు శీతాకాల శిబిరంలో అందిస్తున్న సేవలను ప్రశంసించారు. విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా మంచి విషయమని, విద్యార్థుల సేవా కార్యక్రమాలలో తమ వంతు తోడ్పాటు, సహకారం ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, ఉచితముగా రక్త పరీక్ష, రక్తపోటు, షుగర్ పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులను అందజేశారు. డాక్టర్ సతీష్, జనరల్ ఫిజీషియన్ చే అన్ని రకాల రోగాలకు చికిత్స చేయడమే కాకుండా జీవనశైలిలో వచ్చే మార్పుల వల్ల కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ ఎం సాయి స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల గర్భకోశ వ్యాధులను పరీక్షి ంచి, స్త్రీలు ఎక్కువగా రక్తహీనత బాధపడు తున్నారని, గర్భ కోష వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. రోజువారి నడక, ధ్యానం, ఉప్పును మితంగా వాడడం, ఆకు కూరలు, గింజ ధాన్యాలను ఆహారంలో ఎక్కువగా తీసుకోవడం ద్వారా రక్త పోటు, మధుమేహ సమస్యలు తగ్గించుకోవచ్చునని వైద్యుల బృందం గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నిహారిక, ఉపస ర్పంచ్ మేడబోయిన రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇందిర నైనా దేవి, వార్డ్ మెంబర్లు వంతడుపుల దిలీప్, మంథని ప్రియాంక, కావటి మంజుల, ఎనగందుల రాజేశ్వరి, నాంపల్లి శిరీష, సురక్ష హాస్పిటల్ యాజ మాన్యం, డాక్టర్ అనిల్ కుమార్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఊటూర్ విద్యార్థులకు మోడీ గిఫ్ట్ సైకిల్ల పంపిణీ..

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని ఊటూర్ గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ మోడీ కానుకగా" సైకిల్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి బిజెపి నేతల ఆధ్వర్యంలో పంపిణీ



చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెలిశెట్టి కళ్యాణి కిషోర్, మండల విద్యా అధికారి మధుసూదనాచారి, బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ గోపు శ్రీనివాస్ రెడ్డి, రెమిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాదా శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, బిజెపి నాయకులు: పోచంపల్లి శ్రీనివాస్, గంగాదేవి శ్రీనివాస్, ముద్దసాని వెంకటరాజు రెడ్డి, ముత్యం వినయ్, సింగారపు కుమారస్వామి, మద్దెల నరేష్, పిట్టల రవీందర్, బండారి హరిష్, ఉప్పు రవీందర్, వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు వేయించాలి..

## సహకార సంఘం జిల్లా యూనియన్ హడక్ కమిటీ డైరెక్టర్: దాడి ఆంజనేయులు

మానకొండూర్ : ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పాడి రైతులు తప్పకుండా వేయించాలని ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ హడక్ కమిటీ డైరెక్టర్ దాడి ఆంజనేయులు యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని జగ్గయ్యపల్లి, లింగాపూర్, కొండపల్కల , లక్షీ ్మపూర్ గ్రామాలలో గొర్రెలు మేకల నట్టల నివారణ మందులను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పాకాల వందన రెడ్డి, లింగాపూర్ సర్పంచ్ మోటం సమ్మవ్వసమ్మయ్య, కొండపల్కల సర్పంచ్ మాలక్షి ్మతిరుపతి రెడ్డి, లక్షి ్మపూర్ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా యూనియన్ హడక్ కమిటీ డైరెక్టర్ దాడి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, ఈ అవకాశాన్ని గొల్ల, కుర్మల పారి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూగ జీవాలకు సంబంధించి అన్ని రకాల వ్యాక్సిన్లు, మందులు ప్రభుత్వం నుండి ఉచితంగా పంపిణీ చేసేలా జిల్లా యూనియన్ కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అరవింద రెడ్డి, సుస్మితా రెడ్డి, ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్. గొర్రె కాపర్ల సంఘం అధ్యక్షులు చుక్క రాజమల్లు, నాయకులు తాళ్ల వెంకటేశం, తాళ్ల సంపత్, కొమ్మ అనిల్ కుమార్, గొర్రెలు మేకల ప్రాథమిక పెంపకం దారుల సంఘం అధ్యక్షులు దాడి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఆవురగొని శ్రీహరి, సభ్యులు దాడి కొమురయ్య, దాడీ రాజేందర్, కత్తెర లక్ష ్మణ్, కొమ్ము రాజయ్య, దాడి వెంకటయ్య, నగునూరి సంపత్, కవిత అశోక్, పాదం సందీప్, వీర్ల కోటేశ్వర్, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన వడ్లూరి మల్లమ్మ (83) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు మృతురాలి కుటుంబానికి రూ. 5116/ నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేస్తూ, వారికి అండగా ఉంటామని సర్పంచ్ కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, దళిత నాయకులు రామగిరి నాంపల్లి, కొమ్మ గల్ల దుర్గయ్య, వార్డు సభ్యురాలు మహంకాళి కృష్ణవేణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# లైంగిక నేరస్థుడు సంపంగి ప్రేమ్ కుమార్ పై 'పి.డి. చట్టం' అమలు

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

మైనర్ బాలికలపై లైంగిక దాడులకు పాల్పడుతూ, సమాజంలో భయభ్రాంతులు సృష్టిస్తున్న కరుడుగట్టిన నేరస్థుడు సంపంగి ప్రేమ్ కుమార్ పై కరీంనగర్ పోలీస్ కమిషనర్ పి.డి. యాక్ట్ అమలు చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసి, నిందితుడిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామం కు చెందిన ప్రేమ్ కుమార్ 2019 నుండి వరుస నేరాలకు పాల్పడుతున్నాడు. హైదరాబాద్ (ఖీ.ఖి. నగర్), రాజన్న సిరిసిల్ల (బోయినపల్లి), కరీంనగర్ (రామడుగు, గంగాధర) జిల్లాల పరిధిలో దొంగత నాలు, భౌతిక దాడులు , మైనర్ బాలికలపై లైంగిక వేధింపుల కేసులు ఇతనిపై ఉన్నాయి. గతంలో ఒక మైనర్ బాలిక కిడ్నాప్ , లైంగిక దాడి కేసులో ఇతనికి 10 సంవత్సరాల జైలు శిక్ష కూడా పడింది. 2023లో ఒకసారి పి.డి. చట్టం ప్రయోగించినప్పటికీ, హైకోర్టు బెయిల్ పై విడుదలయ్యాడు. జైలు నుండి విడుదలైనప్పటికీ నిందితుడు తన ప్రవృత్తిని మార్చుకోలేదు. జూలై 2025లో అలుగునూరు సమీపంలోని ఎస్ఆర్ఎస్పి కాలువ వద్ద ఒక మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక ఎదురుతిరగడంతో గాజు సీసాతో తలపై బాది చంపడానికి ప్రయత్నించాడు. ఈ కేసులో జూలై 20న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. సమాజ రక్షణ దృష్ట్యా, ఇలాంటి పునరావృత నేరస్థులపై ఉక్కుపాదం మోపాలని భావించి పీడీ యాక్ట్ అమలు చేసి కరీంనగర్ జిల్లా జైలులో ఉన్న నిందితుడికి పి.డి. యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులను అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ కేసులో సమర్థవంతంగా పనిచేసి పి.డి. చట్టం అమలుకు కృషి చేసిన కరీంనగర్ రూరల్ ఏసిపి జి. విజయ కుమార్, తిమ్మాపూర్ సిఐ జి. సదన్ కుమార్ ఇతర సిబ్బందిని సీపీ ప్రత్యేకంగా అభినందించారు.



# కమలాపూర్‌లో శిశు మందిర్ ప్రహరీ గోడ, గేటు ప్రారంభం

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలకు నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ, గేటును రోటరీ క్లబ్ గవర్నర్ ఎస్.వి. రాంప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో గవర్నర్ ఎస్.వి. రాంప్రసాద్ మాట్లాడుతూ... ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణం భద్రతా లోపమేనని తెలిపారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా రోటరీ క్లబ్ వరంగల్ ఆశ్రయ్ ఆధ్వర్యంలో, క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శి సమన్వయంతో సీఏస్ఆర్ భద్రకాళి ఫ్యూచర్స్ వారి సహకారంతో ప్రహరీ గోడ నిర్మించి గేటు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సదుపాయం వల్ల విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. శిశు మందిర్ వంటి విద్యాసంస్థల్లో చదువుకోవడం ద్వారా విద్యార్థులకు చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మంచి అలవాట్లు అలవడతాయని తెలిపారు. తద్వారా వారు సమాజంలో మంచి పౌరులుగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తారని పేర్కొన్నారు. ఈ విధమైన అవకాశాన్ని కల్పించినందుకు శిశు మందిర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వనిత వాసవి క్లబ్ ప్రెసిడెంట్ దొడ్డ వాణి, దొడ్డ రమేష్, ఆచార్యులు కోడూరి స్వరూప, కమలాపూర్ శిశు మందిర్ స్కూల్ అధ్యక్షుడు దోమకుంట్ల ఓం ప్రకాష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గ్రామ పెద్దలు దొడ్డ రమేష్, గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మూడు మున్సిపాలిటీలలో..

# కాషాయ జెండా ఎగురేస్తాం.. జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి

## మార్చి 31లోపు మూడు సంవత్సరాల నిధులు

## పంచాయితీలలో జమ.. గ్రామాలకు మహర్ధశ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికలలో కరీంనగర్ కొత్త జిల్లా పరిధిలోని అన్ని మండలాలలో ప్రజలు వార్డు మెంబర్ మొదలుకుని, గ్రామ సర్పంచ్‌వరకు భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించడం తమ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చిందని అనేక గ్రామాలలో ఒకటి, రెండు, మూడు ఓట్లతో ఫలితాలు చేజారిపోయాయని అయినప్పటికి ప్రజల్లో పార్టీపై పెరిగిన విశ్వాసానికి ప్రజల మనోభావాలకు అనుగుణంగా రేపు వారి ఆశీస్సులతో ఫిబ్రవరి 15లోపు జరిగే మున్సిపాలిటీల ఎన్నికలలో జిల్లాలోని హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీలపై బిజెపి కాషాయజెండ ఎగురవేస్తామని కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. రేపు జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో అనుసరించబోయే విధివిధానాలపై హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల బిజెపి పార్టీ నాయకులు ఇటీవల నూతనంగా గెలిచిన సర్పంచులతో జిల్లా నేత గంగాడి కృష్ణారెడ్డి జమ్మికుంటలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నేత గంగాడిని ప్రభాతవార్త నియోజకవర్గంలోని పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకురాగా.. ఈ విధంగా స్పందించారు. భారతీయ జనతా పార్టీలో గ్రూపులు, తగాదాలు అంటూ ఎమిలేవని, యావత్తు భారతం మోది నేతృత్వంలో ఏకతాటిపై ముందుకు సాగుతున్నదని, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రాంచందర్‌రావు దిశ నిర్ధేశం మేరకు తామంత సైన్యంలా పనిచేస్తున్నామని గంగాడి తేల్చిచెప్పారు. నిన్న జరిగిన స్థానిక ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరిగిన ఎన్నికలు కాగా, రేపు జరగబోయే మున్సిపాలిటీలు, ఎంపిటిసి, జెడ్పిటిసిలు పార్టీల ప్రాతిపదికగా జరుగుతుండడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి శ్రేణులకు భిఫాంలు ఎవరు ఇస్తారని ప్రభాతవార్త ప్రశ్నిచగా, స్పందించిన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి గ్రామ బూత్ స్థాయి నుండి మొదలుకుని, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పరిశీలకుల నిర్ణయాల మేరకు గెలుపు గుర్రాలను ఎంపిక చేసుకుంటూ ఇంతకాలంగా పార్టీకి సేవలందించిన నాయకులను, కార్యకర్తలకు ప్రాధాన్యతనిచ్చుకుంటూ స్థానిక నేతలు ఇచ్చిన సర్వేల అధారంగా రాష్ట్ర అధిష్టానం సమర్ధవంతులైన బిజెపి గెలుపు గుర్రాలకు

భిపాంలను అందిస్తుందని ఇది ఏ ఒక్కరి చేతిలో ఉన్నది కాదని, కృష్ణారెడ్డి స్పష్టం చేసారు. పార్టీలో ఉంటూ పార్టీ కోసం, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించిన బిజెపి క్యాడర్‌ను తలపై ఎత్తుకుని గెలిపించుకుంటామని కృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి ఊహించిన దానికన్న గ్రామాలలో ఓటింగ్ శాతం అధికంగా పెరిగిందని, ప్రజల అశయాలకు అనుగుణంగా తామంత ఐకమత్యంతో మరింత పార్టీ గెలుపు కోసం శ్రమిస్తామని కృష్ణారెడ్డి అన్నారు. రేపు జరుగనున్న ఎన్నికలు పట్టణ ప్రాంతాలలో జరుగుతున్న దృష్ట్యా విద్యావంతులు, యువత, మేధావులు, ఉద్యోగ వర్గాలు ఓటర్లు ఎక్కువ ఉంటారు. వారంత కోరుకునేది బిజెపి మోది, అమిత్‌షా పాలనకు పట్టం కట్టబోతున్నారని దేశవ్యాప్తంగా గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీలు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక విధాల నిధులు సమకూరుస్తున్నదని ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి అంత కేంద్ర ప్రభుత్వ నిధులే అన్న విషయం ప్రతి పౌరుడు తెలుసుకుని ఉన్నాడన్నారు. మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని అత్యధిక నిధులు కేటాయిస్తూ మున్సిపాలిటీలను మోడల్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతుందని కృష్ణారెడ్డి తేల్చి చెప్పారు.

**15వ ఫైనాన్స్ కమీషన్ నిధులు మార్చి 31లోపు జిపిలలో జమ..**

రాష్ట్రంలో గత రెండున్నర సంవత్సరాలుగా గ్రామపంచాయితీలలో పాలకవర్గాలు లేక గ్రామాలలో సమస్యలు పేరుకుపోయాయని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులు పాలకవర్గాలు లేకపోవడం వల్ల గ్రామపంచాయితీలలో జమకాలేదని బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. 2026 మార్చి 31లోపు మూడు సంవత్సరాల 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులు ప్రతి గ్రామపంచాయితీలలో, మున్సిపాలిటీలలో జమ చేయడం ఢిల్లీలో కసరత్తు జరుగుతుందని కృష్ణారెడ్డి వెల్లడించారు. ప్రతి గ్రామపంచాయితీలలో ఒక్కొక్క పౌరునికి 815 రూపాయల చొప్పున భారత ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని గ్రామాలలో ఉన్న జనాభా ప్రాతిపదికన ఒక్కొక్క జిపికి చిన్న గ్రామపంచాయితీకి 14లక్షలు మొదలుకుని, మేజర్ గ్రామపంచాయితీలకు కోటి రూపాయల పైచిలుకు నిధులు పంచాయితీల ఖాతాలలో జమకానున్నాయని ఇదంత చేస్తున్నది గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం, భారతీయ జనతా పార్టీ మోది ప్రభుత్వం నేరుగా పంచాయితీల ఖాతాలలో జమచేస్తుందని బిజెపి నేత కృష్ణారెడ్డి వెల్లడించారు. వచ్చిన నిధులను ఆయా గ్రామాల అత్యవసర అభివృద్ధి పనులకు పంచాయితీ పాలకవర్గాలు తీర్మాణాలు చేసుకుని, సర్పంచ్ చెక్ పవర్‌తో నిధులు విడుదల చేసుకునే అవకాశం భారత ప్రభుత్వం కల్పించిందన్నారు. రేపు మున్సిపాలిటీలలో అక్కడి జనాభాకు అనుగుణంగా చేపట్టబోయే అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి నిధుల కేటాయింపులో కట్టుబడి ఉందని కృష్ణారెడ్డి వెల్లడించారు. రేపు జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో రాష్ట్ర బిజెపి అధిష్టానం మేరకు అందరం కట్టుబడి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ నిధులను గడప గడప తీసుకెళ్లి వారికి వివరించి, ఓట్లను ఆశిస్తామని మూడు మున్సిపాలిటీలు బిజెపి కైవసం చేసుకుంటుందని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అశాభావం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఓబిసి నాయకులు ఆకుల రాజేందర్, మాజీ జెడ్పిటిసి వలిగే సాంబరావు, జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్‌రావు, ర్యాకం శ్రీనివాస్, బైరెడ్డి వెంకటరమణ, జిల్లా నాయకులు రాజేష్ ఠాకూర్, దొంతుల రాజ్‌కుమార్, బచ్చు శివకుమార్, తూడి రవిచందర్ రెడ్డి, కైలసకోటి గణేష్, జగన్, రవి, రాము, మహేందర్, ఆకుల పోచయ్య, విజయ్‌లతో పాటు పలువురు బిజెపి నేతలు, నాయకులు పాల్గొన్నారు.




## తండ్రికి తలకొరివిపెట్టిన కూతురు..

## శోకసముద్రంలో అంబేద్కర్ కాలనీ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

సృష్టిలో మరణించిన తల్లిదండ్రులకు కొడుకులు కొరివి పెడుతుంటారు. కొడుకులు లేని తల్లిదండ్రులకు కూతుల్లే కొడుకులై తలకొరివిపెట్టే సంఘటనలు ఆయా ప్రాంతాలలో ఎదురుగా చూస్తున్నావారిని కంటతడి పెట్టిస్తుంటాయి. అలాంటి సంఘటనే కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో జరిగింది. కాలనీకి చెందిన ఇల్లందుల భద్రయ్య(65) అనారోగ్యంతో మృతి చెందగా, పిల్లలులేని భద్రయ్య చాలా కాలం క్రితమే తన బంధువుల అమ్మాయిని చిన్నతనంలోనే తెచ్చుకుని పెంచి పెద్దచేసాడు. ఆ కూతురునే కన్న కొడుకులా సాదుకున్న భద్రయ్య మృతి చెందడంతో కుల పెద్దమనుషులు నిర్ణయం మేరకు అంత్యక్రియలలో కూతురు ఇల్లందుల రమ అన్ని తానై తండ్రికి తలకొరివి పెట్టిన సన్నివేశం అంబేద్కర్ కాలనీ వాసులను కంటతడి పెట్టించింది. పెంచుకున్న పుణ్యానికి తండ్రి రుణం తీర్చుకున్న కూతురు రమను జమ్మికుంట పట్టణ ప్రజలు గొప్ప కూతురుగా ప్రశంసిస్తున్నారు. కొడుకులేని లోటును రమ తీర్చడం ఆ కుటుంబం, ఆ కాలనీ శోకసముద్రంలో మునిగిపోయింది.



# హుజూరాబాద్ వార్త



## జమ్మికుంట మున్సిపాలిటీలో ఏసిబి తనిఖీలు

**-- తప్పుడు రికార్డులు, బిల్లులు, రూ. 41,117 నగదు సీజ్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీలో నెలకొన్న అవినీతి ఆరోపణలపై ఏసీబీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిఎస్పి విజయ్ కుమార్ తో కూడిన 12 మంది సభ్యులు మున్సిపాలిటీలో సోదాలను నిర్వహించారు. సోదా నిర్వహణ సమయంలో ఇతరులను లోనికి అనుమతించకుండా తలుపులు మూసివేసి ఒక్కొక్కరిగా ఉద్యోగులతో విచారణ జరిపారు. దాదాపు ఆరు గంటల పాటు విచారణ కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ.... జమ్మికుంట మున్సిపాలిటీలో రికార్డులు సరిగా లేవని, ఉద్యోగులకు సంబంధించిన అటెండెన్స్ వివరాలు పూర్తిగా నమోదు చేయకుండా వదిలివేసారని పేర్కొన్నారు. ఇన్ వార్డులో వచ్చిన ఫిర్యాదులు, బయట ఉన్న ఫిర్యాదుల గురించి పట్టించుకోవడం లేదని వెల్లడించారు. మ్యూటేషన్ వివరాలు సరిగా నమోదు చేయలేదని, బిల్డింగ్ సంబంధించిన పర్మిషన్లు అనుమతులు సరిగా లేవని తెలిపారు. అనధికారికంగా టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో 41,117 రూపాయలు దొరికాయని, వాటికి సంబంధించిన వివరాలు కానీ బిల్లులు కానీ సంబంధిత ఉద్యోగులు వివరణ ఇవ్వలేదన్నారు. ప్రతినిత్యం జెసిబి లెవెలింగ్ బ్లేడు కు 5,000 రూపాయల బిల్లును డ్రా చేస్తున్నారని, దానికి సంబంధించిన వివరాలు సైతం చూపలేదని, అదే విధంగా మున్సిపాలిటీలో ఉన్న ఇతర వెహికిల్ ల యొక్క వినియోగం వాటికి సంబంధించిన బిల్లులు అధికారికంగా లేవనన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సదానందం వద్ద ఫోన్ పే లో కొన్ని డబ్బులు ఉన్నాయని, వాటికి సంబంధించిన సమాధానం సరిగా లేకపోవడంతో ఆ ఫోను సీజ్ చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఉద్యోగుల సమాచారంతో పాటు వెహికల్ కు సంబంధించిన రిపేరు బిల్లులు సరిగా లేవని తమ సోదాలో తెలుసాయన్నారు. పూర్తి రికార్డులను తమ స్వాధీనం చేసుకొని వారం రోజుల్లో నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సోదరులలో ముగ్గురు సిఐ లతో పాటు తొమ్మిది మంది సిబ్బంది పాల్గొన్నారు.



## కార్మికుల సేవలను గుర్తించిన నూతన పాలక వర్గం

**-- చలి నుండి రక్షణ కోసం కార్మికులకు స్వెట్టర్ లు అందజేత**

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామ పంచాయతీ కార్మికులకు నూతన పాలక వర్గం స్వెట్టర్ లను అందజేసింది. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో కార్మికులు గ్రామంలో పనులు చేస్తున్నారని, వారి సౌకర్యార్థం వార్డు సభ్యులు ఈ స్వెట్టర్ లను అందజేస్తున్నట్లు సర్పంచ్ వనజ - కళాధర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో శానిటేషన్, డ్రైనేజీల శుభ్రత, రోడ్ల నిర్వహణ వంటి పనులను కార్మికులు ఉదయం, సాయంత్రం వేళల్లో చేస్తున్నారని, వారికి చలి నుండి రక్షణ కల్పించేందుకు ఈ స్వెట్టర్ లను అందజేస్తున్నట్లు వివరించారు. కార్మికులకు స్వెట్టర్ లను అందజేసి వారి సేవలను గుర్తించి, కార్మికులకు అండగా నిలుస్తామని నూతన పాలక వర్గం తెలిపింది. కార్మికులు ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ పనిని గుర్తించి, వారి సౌకర్యార్థం స్వెట్టర్ లను అందజేసినందుకు వార్డు సభ్యులకు కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.



సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమత నాగరాజు, వార్డు సభ్యులు పిల్లల రాజు, వనమాల నరేష్, మధు, శృతి, వేణు, పాక రాజు, సుమంత్, శివ, సుజాత నవీన్, నాగరాజు, మౌనిక, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో కట్టుదిట్టంగా పోలీసు నాకాబందీ

**-అక్రమాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్ ప్రజా రక్షణే లక్ష్యం**

**-పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని ఎసిపి మడత రమేష్ పర్యవేక్షణలో వన్ టౌన్ సిఐలు ఇంద్రసేన రెడ్డి, రవీందర్‌ల ఆధ్వర్యంలో గోదావరిఖనిలో సోమవారం కట్టుదిట్టంగా నాకాబందీ నిర్వహించారు. 5 ఇంక్లైన్, విటల్ నగర్, తిలక్ నగర్ డౌన్, తిలక్ నగర్, రమేష్ నగర్, చంద్ర శేఖర్ నగర్, సంతోష్ నగర్, ద్వారకా నగర్ ప్రాంతాలలో సిఐ02, ఎస్ఐ 12, సిబ్బంది 100 మందితో ఒకేసారి నాకా బందీ నిర్వహించి వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ వాహన తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ లు స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతోపాటు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడిరగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి, 80 ద్విచక్ర వాహనాలు, 06 ఆటో లు, 03 కార్లు లకు జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని డిసిపి తెలిపారు. ఈ ప్రక్రియను నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డిసెంబర్ 31 రోజు కూడా నిర్వహించడం జరుగుతుందని, 10 గంటల తరువాత స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, నూతన సంవత్సర వేడుకలు వారి వారి కుటుంబ సభ్యులతో ఇంట్లో జరుపుకోవాలని, అనవసరంగా రోడ్లపైకి వచ్చి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలిగించే లాగా ప్రవర్తించడం చేస్తే చట్టబడమైన కఠిన చర్యలు తప్పవని. యువత తాత్కాలిక ఆనందాల కోసం తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని డిసిపి విజ్ఞప్తి చేశారు.

# గోదావరిఖనిలో అండర్-17 ఎస్‌జీఎఫ్ కరాటే టోర్నీ అట్టహాసం

**-ఉమ్మడి కరీంనగర్ విద్యార్థుల సత్తా..**

**13 బంగారు పతకాలు**

**-13 మంది జాతీయ స్థాయికి ఎంపిక**

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా అండర్-17 బాలబాలికల కరాటే టోర్నమెంట్ గోదావరిఖని పట్టణంలో ఆదివారం అట్టహాసంగా జరిగింది. సింగరేణి ఆర్‌సీఓఏ క్లబ్ వేదికగా జరిగిన ఈ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి 13 బంగారు పతకాలు సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ రాష్ట్రస్థాయి సెలక్షన్ పోటీల్లో ప్రతిభ చూపిన 13 మంది బాల, బాలికలు జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ కరాటే పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నుంచి మొత్తం 240 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా, 24 మంది జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. టోర్నీ ప్రారంభంరాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్‌ను పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్ డీఈవో హనుమంతరావు ప్రారంభించారు. స్టేట్ టోర్నీ అబ్జర్వర్‌గా డాక్టర్ దాసరి మల్లేష్ వ్యవహరించారు. జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో హనుమంతరావు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఎస్‌జీఎఫ్ ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సెలక్షన్లు నిర్వహిస్తోందని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని అన్నారు. జాతీయ స్థాయిలోనూ కరాటే క్రీడాకారులు తెలంగాణ ఖ్యాతిని చాటాలని పిలుపునిచ్చారు. గతేడాది జాతీయ స్థాయి పోటీల్లో జిల్లా విద్యార్థులు పతకాలు సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పర్యవేక్షణ - నిర్వహణఈ సెలక్షన్ పోటీలను ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ తగర శంకర్, సిటోరియో కరాటే అసోసియేషన్ స్టేట్ చీఫ్ కరాటే శ్రీనివాస్, జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధి వడ్డేపల్లి సురేష్ పర్యవేక్షించారు. రెఫరీలుగా పసునూటి శంకర్, మందని నాగరాజు, పసునూటి చందు, శ్రావణ్ కుమార్, సుంకే రాజు, బండి పరమేష్, పవన్, బోయపోతు రాము, అన్వేష్ విధులు నిర్వహించారు.

# రాజ్యాంగ బద్ధంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేశా

కక్షపూరితంగా తనను విధుల్లో నుంచి తొలగించారు

**-తువ్వ సతీష్ యాదవ్**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ప్రకారమే తాను సర్పంచ్‌గా పోటీ చేశానని తువ్వ సతీష్ యాదవ్ తెలిపారు. ఇది జీర్ణించుకోలేని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కక్షపూరితంగా నాపై తప్పుడు షోకాజ్ నోటీస్ సృష్టించి పోటీ చేసే అర్హత నీకు లేదని, తనను భయభ్రాంతులకు గురిచేసి విధుల్లోంచి తొలగించారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసినందుకు ఉద్యోగం తీసి వేసిన బసంత్ నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం అనంతరం వార్త జాతీయ దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో పర్మినెంట్ ఉద్యోగిగా బసంత్ నగర్ గ్రామానికి చెందిన తాను పని చేస్తున్నానని తెలిపారు. అయితే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తాను పోటీ చేయగా షాకాజ్ నోటీస్ ఇచ్చి, కంపెనీ నుంచి తొలగించిందని తెలిపారు. దేశానికి వెన్నెముక ఆయన సింగరేణి లాంటి సంస్థలోనే ఇటువంటి నిబంధనలు లేవని, ప్రవేట్ సంస్థ అయినా అల్ట్రాటెక్ కంపెనీ ఉద్దేశ పూర్వకంగానే షోకాజ్ నోటీసు జారీ చేసి ఉద్యోగం తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదే కంపెనీలో జడ్పిటిసిగా పోటీ చేసి పని చేసిన ఐలయ్య పాలకుర్తి గ్రామానికి చెందిన దుర్గం జగన్, రావుల నారాయణ, ఆసం లింగయ్య, తక్కలపల్లికి చెందిన అప్పాసూ బక్కయ్య తదితరులు పోటీ చేసి గెలిచారు. తదనంతరం తిరిగి విధుల్లో చేరి కార్మికులుగా పని పనిచేశారని తువ్వ సతీష్ గుర్తు చేశారు. తన ఉద్యోగాన్ని తనకు ఇప్పించి న్యాయం చేయాలని తువ్వ సతీష్ విజ్ఞప్తి చేశారు.

## పెద్దపల్లి వార్త

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిం చారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగేపల్లి సర్పంచ్‌కు సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం నాగేపల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్‌ను సోమవారం ప్రతిమ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జనగామ సదానందం, జనగామ నాగరాజులు సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాల వేసి సన్మానించి సర్పంచ్‌గా ఎన్నికైన ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా కమిటీ ఎన్నిక

**అధ్యక్షునిగా సట్టు కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి.సమీఉల్లాకన్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:





రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా కమిటీ ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ ఎన్నికల రాష్ట్ర అధ్యక్షులు ఎండి.అబ్దుల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా రెండవ సారి సట్టు కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి.షమీఉల్లాకన్, ఉపాధ్యక్షులుగా అనాసి జ్యోతి, ఆర్థిక కార్యదర్శి రమణారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మల్యాల శంకరయ్య, గౌరవ సలహాదారు కే.సత్యనారాయణ, రాష్ట్ర ప్రతినిధిగా జి.రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్య క్షులు మాట్లాడుతూ టెట్ పండితులకు వారి భాషలలోనే నిర్వహించాలని, పెన్షనర్స్ కు బకాయిలు వెంటనే చెల్లించాలని, పెండిరగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలని, ప్రాథమిక పాఠశాలలో తెలుగు పండిత్ పోస్టులను మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఎన్.బిక్షపతి,రాష్ట్ర ప్రతినిధి జహంగీర్, పలు భాష పండితులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీగా రవి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన తాత రవి యాదవ్ తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ స్టూడియో సెక్టార్ సెక్రటరీగా ఎన్నికైనాడు. రెండుసార్లు ఎన్నికైనట్లు తాత రవి యాదవ్ తెలిపారు. తెలుగు సినీ ఇండస్ట్రీలో టెక్నీషియన్ గా జీవితం ప్రారంభించి అనేక మందికి జీవనోపాధి కల్పిస్తున్న తాత రవి యాదవ్ ఎన్నిక పట్ల పెగడపల్లి గ్రామ ప్రజలతోపాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు తాటిపల్లి లో పౌర హక్కుల దినోత్సవం

### మల్యాల తహసిల్దార్ వసంత

మల్యాల, ప్రభాతవార్త మల్యాల

మండలం తాటిపల్లి గ్రామంలో ఈనెల 30 మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మల్యాల తహసిల్దారు వసంత తెలిపారు, ఈ మేరకు తాటిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 11 గంటలకు నిర్వహించే అవగాహన కార్యక్రమానికి గ్రామస్తులు హాజరు కావాలని కోరారు, షెడ్యూలు కులాలు, షెడ్యూల్ తెగలు , అంటరానితనం నిర్మూలన, నివారణ, నిరోధక చట్టంపై ఈ సందర్భంగా పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,

## మృతుని కుటుంబానికి కొత్తూరి మహేష్ ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణ కేంద్రానికి చెందిన పెద్దెల్లి సుధీర్ గత కొద్ది రోజుల కిందట జరిగినరోడ్డు ప్రమాదం లో మరణించగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందించారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నిరుపేదలకు అండగా నిలుస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్ ,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ ,మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ , మహమ్మద్ చాన్ పాషా, కళ్యాణపు శ్రీనివాస్ స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థి వి శ్రీనివాస్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు నలు మాచా హరిప్రసాద్ ఎం కుమారస్వామి జీ రమణారెడ్డి బి హరి ప్రసాద్ డి రమేష్ వి.రమేష్ వి మహేష్ డి భాగ్యలక్ష్మి ఎం సౌజన్య డి సత్యనారాయణ జిగనేష్ వీ రవిచరణ్, కెరాకేష్ తమ మిత్రుని జ్ఞాపకార్థం ఇంటర్ మొదటి సంవత్సరంలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను పంపిణీ చేయడం జరిగింది ఈ మేరకు ఘర్కుర్తి సాయి శ్రీజ 1116/ఎం ఈశ్వర్ కు 700/ ఏ సాత్విక్ 500 వజహత్ పర్వీన్ 500 ,వి సౌమ్యకు 500 ,వై శ్రీనిధి కు 500 నగదు ప్రోత్సాహంతో పాటు ఫండమెంటల్ ఆఫ్ మ్యాథమెటిక్స్ బుక్స్ ని ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం శరత్చంద్ర ప్రకాష్ కళాశాల అధ్యాపకులు ఐలయ్య శ్రీనివాస్ మనోహర్ స్వామి శ్రీధర్ భరణి సబితా రాణి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు శ్రీనివాస్ మిత్రబృందం తరఫున పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల విద్యాధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ మేమంతా ఈ కళాశాలలోనే చదువుకొని సమాజంలో మంచి స్థాయిలో పని చేస్తున్నామని మీరంతా కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత చెంది జీవితంలో స్థిరపడాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శరత్ మాట్లాడుతూ శ్రీనివాస్ మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలిపినారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 2006 2007 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది, 18 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఒకే వేదికపై కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, అప్పుడు చదువు చెప్పిన గురువులను సన్మానించారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాసారపు నరేష్, సుమన్, వందిరి సురేష్, గద్దం వంశి, జలంధర్, అటుకుల మైపాల్, బాబు, శేఖర్, భాగ్య, గీత, శ్రీలత, రేణుక, నాగ తదితరులు పాల్గొన్నారు.

## రాగంపేట లో పెద్ద సంఖ్యలో మోడీ మన్ కీ బాత్

### వీక్షించిన ప్రజలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలం రాగం పేట గ్రామంలో ప్రతి నెల చివరి ఆదివారం వచ్చే మోడీ మన్ కీ బాత్ రికార్డెడ్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ప్రజలు బిజెపి నాయకులతో కలసి ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత వీక్షి ంచారు.ఈ సందర్భంగా బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఒకవైపు ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచితే కాంగ్రెస్ నాయకులు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ ఎత్తివేస్తుందని ప్రచారం చేయడం హాస్యాస్పదమని అన్నారుబిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ మాజీ ఎంపీటీసీ భత్తుల లక్ష్మీ నారాయణ బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు మొగిలి మహేష్ , చిల్లా శ్రవణ్ కుమార్, అర్నకొండ తాజా మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య ,బైరగొని కిట్టు గౌడ్, మొగిలి సారయ్య, తాటికొండ కుమార్ , మేకల కనకయ్య, వార్డు సభ్యులు శిరవేణి మల్లేశం శిరవేణి సంపత్ శిరవేణి సంతోష్, గుండె వెంకటేష్ గసిగంటి రవి, గద్దం రమేష్, శ్రీపాద రవీందర్, రాపల్లి శ్రీనివాస్, దయాల శేఖర్, వెంకటరమణ, మొగిలి మహేష్ , పొలవేణి సంతోష్, తమన వేణి శ్రీనివాస్, ఏలిగేటి సదయ్య, దుష్యంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొండ శ్రీధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అల్లం వినోద్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొండ శ్రీధర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకులు, అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి డాక్టర్ శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో డాక్టర్ కొండ శ్రీధర్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు బాధ్యతగా మరింత శ్రమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, విజ్ఞన్న యువసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ శ్రీధర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## చొప్పదండి వార్త



## ఒక్క రూపాయికి నల్ల కనెక్షన్

### గ్రామం లో ఆడపిల్ల పుడితే రూ.2016 డిపాజిట్

గంగాధర,ప్రభాత వార్త :



మండలంలోని కురిక్యాల గ్రామపంచాయతీ పాలకవర్గం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కడారి రేణుక అధ్యక్షతన పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పాలకవర్గం తీర్మానాలను ఆమోదించారు గ్రామంలో కొత్తగా నల్ల కనెక్షన్ తీసుకునేవారు ఒక్క రూపాయి చెల్లిస్తే కనెక్షన్ ఇస్తామని గ్రామంలో ఆడపిల్ల పుడితే 2016 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేస్తామని పాలకవర్గం తీర్మానం చేసింది ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు అభినందించారు

## బల్వంతపూర్ లో పూర్వ విద్యార్థులు సమ్మేళనం

మల్యాల , ప్రభాతవార్త



మల్యాల మండలం బలవంతపూర్ జడ్పీ హైస్కూల్ లో 1992!!93 బ్యాచ్ 7 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 32 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్నారు, ఈ సందర్భంగా, తమకు పాఠాలు నేర్పిన సర్వాపూర్ కు చెందిన ఉపాధ్యాయుడు రాజిరెడ్డిని ఘనంగా సన్మానించారు, అంతేకాకుండా తమకు విద్యాబుద్దులు నేర్పిన రామచంద్రం ,నారాయణ స్వామి, శంకరయ్య ల మృతి పట్ల సంతాపం తెలిపారు, బలవంతపూర్ గ్రామానికి చెందిన దొమ్మాటి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు,

## ఏసీపీని కలసిన వెదురు గట్ట సర్పంచ్

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని వెదురు గట్ట సర్పంచ్ పెంచాలా శ్రీనివాస్ కరీంనగర్ రూరల్ ఏసిపి జి విజయ్ కుమార్ చొప్పదండి పోలీస్ స్టేషన్లు సందర్శించగా మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాంతిభద్రతల నిర్వహణలో భాగంగా తమ గ్రామంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ పోలీస్ శాఖకు విన్నవించి వెదురుగట్ట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేతందుకు కృషి చేస్తానని తెలిపారు చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్ ఎస్సై నరేష్ రెడ్డిల సహకారంతో తమ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలను గ్రామ పాలకవర్గం నుండి తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చొప్పదండి మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్ పలువురు నాయకులు పాల్గొన్నారు



# విద్యారంగ అభివృద్ధే బీజేపీ లక్ష్యం

### -నాలుగు గ్రామాల్లో పదో విద్యార్థులకు మోడీ గిఫ్ట్‌గా సైకిళ్ల పంపిణీ
### -డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



విద్యారంగ అభివృద్ధే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు ధర్మారం, నాగారం, కొలనూరు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మోడీ గిఫ్ట్ గా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అందజేసిన సైకిల్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోడీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లు విద్య, వైద్య రంగాల అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు సమయానుకూలంగా పాఠశాలలకు వెళ్లేందుకు సైకిళ్ల ఉపయోగపడతా యన్నారు.



విద్యలో వెనుకబాటు తనాన్ని తొలగించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ఫీజు మొత్తం ఎంపీ బండి సంజయ్ కుమార్ చెల్లించారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాటించాల్సిన మంచి అలవాట్లపై అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడిచి సమాజానికి విద్యార్థులు ఉపయోగపడాలన్నారు. అంతేకాకుండా మద్యపానం, ధూమపానం సేవించే వారిని నివారించేందుకు విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. విద్యతోపాటు ఆటలపై కూడా విద్యార్థులు ఆసక్తి కనపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు,సర్పంచ్ మీర్యాల్కర్ బాలాజీ,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం,జిల్లా కార్యదర్శి సురేందర్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం,మాజీ జడ్పీటీసీ అన్నపూర్ణ,అజ్మీరా తండా సర్పంచ్ జయరాం, సీనియర్ నాయకులు జవ్వాజి తిరుపతి గౌడ్, వెంకటి, సురేష్ గౌడ్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఆలయాల ముస్తాబు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ఏకాదశి పర్వదినం సందర్భంగా వేములవాడ అనుబంధ దేవాలయమైన కోనరావుపేట మండలం మామిడిపల్లి శ్రీ సీతా రాముల ఆలయాన్ని అర్చకులు, ఆలయ అధికారులు ముస్తాబ్ చేశారు. స్వామి వారి దర్శనానికి వైకుంఠ ద్వార దర్శన మండపాలను సిద్ధం చేశారు. ఆలయ ఆవరణలో స్వామివారి దర్శనం కోసం వైకుంఠ మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి ముస్తాబు చేశారు. ముక్కోటి ఏకాదశి రోజున భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశారు.

## నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు నీటి విడుదల

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





మండలంలోని నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు నుండి అధికారులు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టులో సామర్థ్యం మేర నీరు ఉండగా రైతుల సౌకర్యార్థం సుమారు 1600ల ఎకరాలకు కుడి కాలువ నుండి నీటిని విడుదల చేసినట్లు డీఈ కృష్ణరెడ్డి తెలిపారు. రైతులు పంట పొలాలకు సాగు నీరు అందించే ఉద్దేశ్యంతో నీటిని వదిలినట్ల పేర్కొన్నారు. రైతులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ సర్పంచ్‌లు కమ్మరి స్వప్న, ఇస్లావత్ మంజుల, గుండా వేంకటేష్ గౌడ్, బానోతు నరేష్‌నాయక్,ఏఈలు శ్రీశైలం, రాల్, రైతులు దాదె భాస్కర్, పెంతల శ్రీనివాస్ లు ఉన్నారు.

## పోలీసులు అదుపులో ఆశా కార్యకర్తలు

చందుర్తి ప్రభాతవార్త:



ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆశా కార్యకర్తలు అన్నారు.. తమ సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ అసెంబ్లీకి వెళుతున్నట్లు సమాచారం ఉందని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని,మండల ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు సిరం గాయత్రి తెలిపారు. తమకు అసలు సమ్మె అనే సమాచారమే లేదని,ఎలా హైదరాబాద్ వెళ్తామని ఆశలు మండిపడ్డారు. ఎలాంటి నోటీసులు లేకుండా మల్యాల చెందిన ఆశ కార్యకర్తలు స్రవంతి,మానస, స్వప్న,మంజుల లను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. తమ విధులకు ఆటంకం కలిగిస్తూ పోలీస్ స్టేషన్ లో ఉంచడం తగదని విమర్శించారు.

## ఎన్నికల వ్యయం సమర్పణ కార్యక్రమంలో అభ్యర్థులు

**చందుర్తి ప్రభాత వార్త:** ఈనెల 11వ తేదీన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల వ్యయం వివరాలను చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సమర్పిస్తున్నారు, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు తమ వ్యయాన్ని సమర్పించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉండడంతో అభ్యర్థులు వ్యయాన్ని సమర్పించే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు, ఈనెల 31వ తేదీలోపు ఎన్నికల ఖర్చులను సమర్పించాలని అభ్యర్థులకు ఆదేశాలు జారీ కావడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో పోటీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యులు అధికారులకు లెక్కలు చెబుతున్నారు. ఎన్నికల వ్యయాన్ని సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు మండల పరిషత్ కార్యాలయానికి తరలివస్తున్నారు. దీంతో మండల పరిషత్ కార్యాలయం సందడిగా మారింది.



# వేములవాడ వార్త

## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం : సిఐటియు

వేములవాడ అర్బన్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్, రూరల్ పరిధిలోని ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని జిల్లా సిఐటియు కమిటీ తీవ్రంగా ఖండించింది. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకుని, ఉదయం 11 గంటల వరకు పోలీస్ స్టేషన్‌లో ఉంచడంపై సిఐటియు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆశా వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలి తప్ప, ఇలా మహిళా కార్మికులను గంటల తరబడి స్టేషన్లలో కూర్చోబెట్టి అవమానించడం సరైంది కాదని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం, కనీస భద్రత, బీమా సౌకర్యం మరియు మట్టి ఖర్చులు వంటి డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు బాసలత, పాక ఉమా, గుమ్మడి జయశీల, దమ్మలత, రేణుక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ల ముందస్తు అరెస్ట్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలనికి చెందిన కొంతమంది మాజీ సర్పంచ్ లను సోమవారం ఉదయం రుద్రంగి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగవత్ తిరుపతి మాట్లాడుతూ.. గతంలో గ్రామాల అభివృద్ధి సర్పంచ్ లు అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని అట్టి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లుల విషయంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తుండగా మమ్మల్ని రుద్రంగి పోలీసులు అరెస్టు చేయడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే గతంలో చేసిన అభివృద్ధి పనుల కు సంబంధించిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో మాజీ సర్పంచులమంతా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగవత్ తిరుపతి, గుగులోత్ మోహన్, గుగులోత్ గజాన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థిని అస్వస్థత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఆనారోగ్యంతో బాధపడతూ అస్వస్థతకు గురైంది. విద్యార్థిని ఉంటున్న హాస్టల్‌లో చలితీవ్రత ఉండడం వలన స్వల్పంగా అస్వస్థతకు గురికాగా ప్రిన్సిపాల్ ఆర్ఎస్ యాదవ్ వెంటనే అంబులెన్స్‌లో కోనరావుపేట సర్కార్ దవాఖనకు తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు సైతం సమాచారం అందించగా అక్కడికి చేరుకుని వైద్యం చేయించి ఇంటికి తీసుకువెళ్లినట్లు తెలిసింది.

# ఘనంగా సింగరేణి రిటైర్డు కార్మికుల ద్వితీయ ఆత్మీయ మహా సమ్మేళనం





రామగిరి, ప్రభాతవార్త: సింగరేణి రిటైర్డు కార్మికుల ద్వితీయ ఆత్మీయ మహా సమ్మేళనం ఆల్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సోమవారం రామగిరి మండలం సెంటినరీకాలనీలోని సాయిరామ్ గార్డెన్‌లో చేపట్టారు. పెద్ద సంఖ్యలో రిటైర్డు కార్మికులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా సింగరేణి రిటైర్డ్ డైరెక్టర్ ఆపరేషన్ దత్తాత్రేయులు, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచారీ, అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ హాజరై మాట్లాడారు. విశ్రాంత కార్మికులు సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని వారు పేర్కొన్నారు. విశ్రాంతి అనంతరం కూడా కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై సంఘం ద్వారా పోరాటం కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గౌతం శంకరయ్య, సురభి ప్రసాద్ మాట్లాడుతూ పెన్షన్, సీఎంపీఎఫ్, ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాలపై ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశం ద్వారా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పరస్పర అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 జీఎం సుధాకర్ రావు, ఎస్ఓటు జీఎం నాగేశ్వర్ రావు, అధికారులు బాబ్ రావు, రిటైర్డ్ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ లక్ష్మీ నారాయణ, సంఘ ప్రతినిధులు పూదరి నర్సయ్య, పట్నం సత్యనారాయణ, ఎగోలపు మల్లయ్య, చేలుకల జవహర్, తోట మొండయ్య, ఎండి సలీం, కోలిపాక సత్యనారాయణ, నలువల దామోదర్, కే.శ్రీనివాస్ రెడ్డి, పాముల శేషగిరి, కొండ సమ్మయ్య, ఆయిలయ్య, వసంత నాగేశ్వర్ రావు, ఒజీర్, రఫీ, రంగిశెట్టి వెంకన్న, రామిడి వెంకటేశ్వర్లు, నూనె రాజేశం, చిట్యాల యాకూబ్, గందం సత్యనారాయణ, పర్సా బక్కయ్య, విశ్రాంత ఉద్యోగులున్నారు.

# మంథని వార్త

## ముళ్ల పొదలను తొలగించిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ సోమవారం తొలగింపజేయించారు. వాహనదారులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పారిశుధ్య సిబ్బంది, జేసీబీ సహాయంతో ఈ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధిలో ముత్తారం మండలంలో ముందు వరుసలో నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కోమల సంధ్య తిరుపతి, కలవేన దేవరాజ్, పందిలా అంజి, అడిచర్ల సాగర్, తోడేటి నాగరాజు, మల్లికార్జున్, శివ తదితరులున్నారు.

## జీఎంకు సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న సింగరేణి ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర్ రావును జీఎం కార్యాలయంలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆర్జీ 3 వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర రావు, లైజన్ ఆఫీసర్ గడిపల్లి మహేష్, కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు కనుకుంట్ల బానేష్, ఎస్ అండ్ పిసి జమేధర్ మనీష్ విక్టర్, సెంట్రల్ కమిటీ మొగిలి పాక రవి, బ్రాంచ్ కార్యదర్శి వంగపండ్ల సుమన్, బిసి నాయకుడు ఎపిఎఎలిపి ఫిట్ కార్యదర్శి ఎం.శంకర్ దయాల్ శర్మ, నక్క రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత బకాయిల చెల్లింపు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్‌లోని రాంనగర్‌లో గల అక్షయ స్వశక్తి గ్రూప్ సభ్యులు తీసుకున్న రుణం బాకీ పడ్డారు. 10 మంది గ్రూప్ సభ్యుల మధ్య సయోధ్య లేక 2 సంవత్సరాలుగా రూ.3.47 లక్షల బకాయి ఉన్నారు. దీంతో ఈ విషయం కాస్త యూనియన్ బ్యాంకు మేనేజర్ కొత్తర మురళి, అసిస్టెంట్ మేనేజర్ చైతన్య నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు దృష్టికి తీసుకువచ్చారు. గత వారం రోజులుగా సర్పంచ్ మహిళలతో మాట్లాడి దీర్ఘకాలిక రుణం చెల్లించడానికి మహిళ గ్రూప్ సభ్యులను ఒప్పించారు. సోమవారం ఐకెపి సిసి బత్తుల శంకర్, సిఏ కలికోట సువర్ణ బకాయి లెక్కించగా మొదటి విడుత ఐదుగురు సభ్యులు రూ.1.68 లక్షలు చెల్లించారు.మిగతా రూ.1.79 లక్షలు నెల లోపు చెల్లిస్తారని తీర్మాణం చేయించారు.

## తాసిల్దారును సన్మానించిన నాయకులు

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:





స్థానిక తాసిల్దార్ జగదీశ్వర్ రావు ఆర్డీవోగా పదోన్నతి పొందిన శుభ సందర్భంగా సోమవారం స్థానిక బి ఆర్ఎస్ నాయకులు వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పదవులు ఇంకా ఎన్నో చేపట్టాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ నోనేట్ సంపత్ కుమార్ వైస్ ఎంపీపీ శిరీష సర్పంచులు రాణి మోహన్ తీగల నాగరాజు శ్రీదేవి రాజు మాజీ కోఆప్షన్ సభ్యులు మాజీ ఉప సర్పంచ్ నాయకులుపాల్గొన్నారు అదేవిధంగా మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ తాసిల్దారును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## జనవరి 10లోపు స్వయం ఉపాధి కొరకు ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జనవరి 10 లోపు స్వయం ఉపాధి కొరకు ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో నివసిస్తున్న ట్రాన్స్ జెండర్ లకు స్వయం ఉపాధి, పునరావాసం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చే వికలాంగులు వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ ద్వారా మన జిల్లాకు 2 యూనిట్ల ద్వారా లక్ష యాభై వేల రూపాయలు మంజూరు కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గుర్తింపు కార్డు ఉన్న 18 నుంచి 55 సంవత్సరాల వయసు గల ట్రాన్స్ జెండర్ లు స్వయం ఉపాధి యూనిట్ల కొరకు జనవరి 10 లోపు ఐడిఓసి రూమ్ నెంబర్ 114 లో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని, ఇతర వివరాలకు 994949461, 9440852495 నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జీఎం, సర్పంచ్‌లకు సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



ఈ నెలాఖరున పదవీ విరమణ పొందను సింగరేణి ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర్ రావును, ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, చిందం మహేష్‌లను సెంటినరీకాలనీ రామగిరి వర్తక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామగిరి వర్తక సంఘం అధ్యక్షులు ఆకుల నారాయణ, ఉపాధ్యక్షులు గట్ల సంపత్ రెడ్డి, కొంక రాజు, చికెన్ సెంటర్ రాజు, పూసర్ల మొగిలి, సంపత్, గోపాల్, రాములు, పబ్బా సది, వెంకన్న, సమ్మెట రాజేశం, శ్రీధర్, దేవ రమేష్, రమేష్, కొలిపాక కుమార్, లక్ష్మీనారాయణ, వంశీ తదితరులున్నారు.

## జీఎం దంపతులకు ఆత్మీయ సన్మానం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న సింగరేణి ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర రావు అలివేణి దంపతులను సిహెచ్‌పి ఆవరణలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసి డిజీఎం కాశీ విశ్వేశ్వర రావు, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు గంధం శ్రీనివాస్, కిషన్ నాయక్, ఏరియా ఇంజనీర్ వివి.సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫొంటింగ్, మేనేజర్ రావుల పాపయ్య తదితరులున్నారు.



## నట్టల మందు పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ బంగారు రమేష్ ఆధ్వర్యంలో గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ పశువుల సంబంధించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు ఉచితంగా ప్రభుత్వ విచ్చే మందులను సద్వినియోగం చేసుకొని గొర్రెలకు ఇలాంటి రోగాలు రాకుండా చూసుకోవాలని గొర్ల యాజమాన్యాలు కోరారుఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ గండు సురేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, వార్డ్ సభ్యులు సొన్నెటెంకం అనిత అన్వేష్ , కొంతం సంధ్య మధుకర్, కానుగంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భీమరాజుపల్లిలో విద్యుత్ సమస్యలపై సమావేశం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని భీమరాజుపల్లిలో నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన విద్యుత్ సమస్యల సమావేశానికి రైతుల నుండి భారీ స్పందన లభించింది. గ్రామంలో కొంతకాలంగా విద్యుత్ నియంత్రిక ఒకటే ఉండటంతో నోవోల్టీ సమస్య కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో పాటు మోటర్లు కాలిపోవడం వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిన్నపాటి గాలి వానకే గ్రామం లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండటంతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. వ్యవసాయ మోటర్ల కనెక్షన్లు అధికంగా ఉండడం దానికి సరిపడా విద్యుత్ నియంత్రికలు లేకపోవడంతో లో ఓల్టేజ్ సమస్య తో తరచూ మోటార్లు కాలిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఈ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తీసుకుపోవడంతో గ్రామ పరిధిలోని లోఓల్టేజి సమ స్యను తీర్చేందుకు మూడు నూతన విద్యుత్ నియం త్రికలు ఏర్పాటు చేస్తామని అధి కారులు హామీ ఇచ్చారు. గ్రామంలో అవసరం మేర నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని గృహ వినియోగదారులకు గాని రైతులకు గాని విద్యుత్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చొరవ చూపుతామని అధికారులు తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి సమావేశం ఏర్పాటు చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు గ్రామ ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి, ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, విద్యుత్ ఏఇ రాకేష్, ఏ ఎల్ ఎం ఆదర్శ్, గ్రామపంచాయితీ పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

సి ఐ రాం నర్సింహారెడ్డి. ధర్మపురి, ప్రభాతవార్త. ధర్మపురి క్షేత్రంలో ఈనెల 30న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీఐ రాం నర్సింహారెడ్డి సోమవారం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం నుండి మంగళవారం రాత్రి వరకు దేవాలయం వరకు భక్తుల వాహనాలకు అనుమతి ఉండదని , భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున నంది చౌరస్తా, గోదావరి నది , బ్రాహ్మణ సంఘం భవనం నుండి దేవాలయానికి వచ్చే వాహనాలకు అనుమతి లేదని ఇట్టి విషయాన్ని భక్తులు గమనించాలని ఆయన పేర్కొన్నారు. నంది విగ్రహం చౌరస్తా, హరిత హోటల్, మంగలి గడ్డ, బ్రాహ్మణ సంఘం భవనం వద్ద ఏర్పాటుచేసిన వాహనాల పార్కింగ్ లో వాహనాలను నిలిపి కాలినడకన దేవాలయానికి వెళ్లాలని సిఐ సూచించారు.

## నూతన పాలకవర్గానికి సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని చిల్వాకోడూర్ మాజీ సర్పంచ్ కందుకూరి పద్మావతి రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ మరియు నూతన పాలకవర్గానికి శాలువాలతో సత్కరించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పద్మావతి రవీందర్ మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేలా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్, ఉప సర్పంచ్ దీటి మహేష్ ,కార్యదర్శి రవిరాజ్, వార్డ్ సభ్యులు, కూన రాజేందర్, ఒరగంటి అనిల్, జంగం నాగయ్య, అలీం, తొట్ల సురేష్, కాలీద్, గంధం నర్సయ్య, గొట్కూరి చంద్రయ్య, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిఎంను కలిసిన సర్పంచ్

**రామగిరి, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌ను రామగిరి మండలం ముస్త్యాల గ్రామ సర్పంచ్ సుంకరి మహేందర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిఎంకు సర్పంచ్ మహేందర్, ఉపసర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణతోపాటు వార్డు సభ్యులు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. గ్రామంలో ఐకెపి ఏర్పాటుకు స్థలం, పుష్కర ఘాటు, వీధిలైట్లు, స్మశాన వాటికకు రహదారి తదితర గ్రామంలోని మౌలిక వసతులు కల్పించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని జిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు విజయ్, సందీప్, శ్రీనివాస్, శారద, నరసయ్య, కనకతారా తదితరులున్నారు.



## ఆయిల్ ఫాం సాగుపై రైతులకు శిక్షణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆయిల్ ఫామ్ సాగుపై మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతులకు వ్యవసాయ అధికారులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బోట్ల కరుణ మాట్లాడుతూ ప్రస్తుత కాలం లో పంట మార్పిడి తప్పనిసరి అని ఆయిల్ ఫామ్ సాగుతో పంట మార్పిడి చేయడంతో పాటు అంతర పంటలుగా ఆరుతడి పంటలు ఉద్యానవన పంటలు వేసుకోవచ్చని దానివలన రైతులకు అధిక ఆదాయం సమకూరే అవకాశం ఉంటుందని కావున రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉద్యానవన శాఖ అధికారిణి అర్చన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుపై 90 శాతం సబ్సిడీ అలాగే ఇరిగేషన్ కి ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ, బీసీ, ఓసీలకు 5 ఎకరాల లోపు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఐదు ఎకరాల పైన ఉన్న ఓసీలకు 80 శాతం, బీసీలకు 90 శాతం సబ్సిడీ ఉందని ఇది అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపి చైర్మన్ భీమ సంతోష్, వ్యవసాయ, ఉద్యాన శాఖ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు చేయడం సరికాదు

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్

చందుర్తి, డిసెంబర్ ప్రభాతవార్త:

గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వకుండా తాజా మాజీ సర్పంచులను అరెస్టు చేయడం సరైనది కాదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళుతున్నారన్న ముందస్తు సమాచారం మేరకు రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, మూడపల్లి మాజీ సర్పంచ్ చిలుక అంజిబాబు, సిరికొండ శ్రీనివాస్ లను సోమవారం పోలీసులు అరెస్టు చేసి చందుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా చందుర్తి మండలంలో మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల కోసం, రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా మండలంలోని తాజా మాజీ సర్పంచ్ ల ను అక్రమంగా అరెస్టు చేపించిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ అరెస్టులకు బెదిరేది లేదని, గత ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా ఆర్థికంగా ఇబ్బందులు, మానసిక క్షోభకు గురిచేస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తప్పకుండా తగిన గుణపాఠం చెబుతారన్నారు.






## గొర్ల మేకలకు నట్టల నివారణ మందులు


వెల్గటూర్-ప్రభాతవార్త :



వెల్గటూర్ మండలంలోని శాఖాపూర్ గ్రామంలో 432 గొర్లకు , 229 మేకలకు ఉచితంగా ఉచితంగా నత్తల నివారణ మందులను తాగించారు, కిషన్రావుపేట గ్రామంలో 1592 గొర్రెలకు 398 మేకలకు నట్టల నివారణ మందులను తాగించారు. ఈ కార్యక్రమంలో శాఖాపూర్ గ్రామ ఉప సర్పంచ్ బోడ కుంటి అశోక్ ,తనుగుల మహేష్, కిషన్ రావు పేట గ్రామ సర్పంచ్ కుమ్మరి సునీత కోటిలింగాల టెంపుల్ చైర్మన్ పూదరి రవి, గొర్రెల ,మేకల, పెంపకం దారులు లింగయ్య చంద్రయ్య సాగర్ లు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారిని పోలసాని శ్రీ ప్రియ, ఆకుల నాగరాజు నారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటిసి బాదినేని రాజేందర్‌ను పరామర్శించిన డా. పేట భాస్కర్

బుగ్గారం ప్రభాతవార్త:




ధర్మపురి మాజీ ఎంపిపి, బుగ్గారం మండల తాజా మాజీ జడ్పీటిసి, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాదినేని రాజేందర్ తండ్రి రాజమల్లు ఈమధ్యనే మృతి చెందగా తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, మున్నూరు కాపు సంఘం, జేఏసీ జిల్లా నాయకులతో కలిసి సోమవారం తన సొంత గ్రామం గోపులాపూర్ లో పరామర్శించారు. ఈసందర్భంగా మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పేట భాస్కర్ తో పాటు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి, జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు రేగుల మోహన్, మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బందారు శంకర్, జిల్లా నాయకులు బోమ్మెన శ్రీవారి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త:

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రాం సుధాకర్ రావు జన్మదిన సందర్భంగా స్థానిక బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ధర్మపురి పట్టణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ కు చెందిన సన్ రైజ్ ఆస్పత్రి నిర్వాహకుల సహకారంతో ఏర్పాటుచేసిన ఇట్టి వైద్య శిబిరంలో సుమారు 350 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం కూరగాయల మార్కెట్ యార్డులో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు స్థానిక లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో రాం సుధాకర్ రావు పేరుతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెండేళ్ల గుర్తింపు కాలం ముగిసింది

## ▣సింగరేణిలో పెరుగుతున్న అసంతృప్తి

## ▣అధికారానికి దగ్గర.. ఫలితాలకు దూరం?

గోదావరిఖని ,ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్‌లో జరిగిన యూనియన్ ఎన్నికలకు రెండేళ్ళ పూర్తయ్యాయి. అప్పట్లో భారీ హామీలు, పెద్ద ఆశలతో అధికారంలోకి వచ్చిన గుర్తింపు-ప్రాతినిధ్య కార్మిక సంఘాలు ఇప్పుడు తీవ్ర విమర్శల మధ్య నిలిచాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలకు అనుబంధ యూనియన్లే సింగరేణిలో పట్టు సాధించినా, కార్మికుల సమస్యల పరిష్కారంలో ఆశించిన ఫలితాలు కనిపించకపోవడం అసంతృప్తికి దారి తీస్తోంది.

### ▣గుర్తింపు కాలపరిమితిపై అయోమయం

2023 డిసెంబర్ 27న నిర్వహించిన ఎన్నికలకు రెండేళ్ల కాలపరిమితి ఉండగా, గుర్తింపు హోదా పత్రాలు మాత్రం 2024 సెప్టెంబర్‌లోనే అందాయి. దీంతో కాలపరిమితి ఎన్నికల తేదీ నుంచే లెక్కించాలా? లేక హోదా పత్రం ఇచ్చిన రోజు నుంచా? అన్న ప్రశ్న తలెత్తింది. ఈ గందరగోళం మధ్య కొన్ని యూనియన్లు ఇప్పటికే కార్మిక శాఖను ఆశ్రయించి, వెంటనే కొత్త ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి.అధికారంలో ఉన్నా.. ప్రయోజనం లేదన్న భావగుర్తింపు సంఘాలుగా కాంగ్రెస్‌కు అనుబంధ ఐఎన్టీయూసీ, ప్రభుత్వ భాగస్వామ్య పార్టీ సీపీఐకి చెందిన యూనియన్లు కొనసాగుతున్నాయి. అయితే "ప్రభుత్వానికి దగ్గరగా ఉన్నా, కార్మికులకు మాత్రం దూరమే" అన్న భావన గనుల్లో బలంగా వినిపిస్తోంది. అధికారానికి సమీపం సమస్యల పరిష్కారానికి దోహదపడలేదని కార్మికులు వ్యాఖ్యానిస్తున్నారు.

### ▣హామీల మోత.. అమలు శూన్యం

ఎన్నికల ప్రచారంలో ఇంటి స్థలాలు, స్వంత ఇళ్లు, రుణ మాఫీ, మారుపేర్ల సమస్య పరిష్కారం, కొత్త బావులు, మెరుగైన వైద్య సదుపాయాలు, పారదర్శక మెడికల్ బోర్డు వంటి హామీలు వెల్లువెత్తాయి. రెండేళ్ల గడిచినా వీటిలో చాలా అంశాలు అమలు దశకు చేరలేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. "ఏం సాధించారో స్పష్టంగా చెప్పాలి" అన్న డిమాండ్ పెరుగుతోంది.గతంతో పోలిగత ప్రభుత్వ హయాంలో టీబీజీకేఎస్ అనుబంధ యూనియన్ల కాలంలో కారుణ్య నియామకాలు, హౌసింగ్ లోన్ వడ్డీ రాయితీలు, తెలంగాణ ఇంక్రిమెంట్ వంటి అంశాల్లో సాధించిన ప్రయోజనాలను కార్మికులు గుర్తు చేసుకుంటున్నారు. అప్పటితో పోలిస్తే ప్రస్తుత యూనియన్ల పనితీరు బలహీనంగా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది

### ▣నిరసనలు.. కానీ ఒత్తిడి తక్కువ

సింగరేణి సందర్భంగా విధులు తగ్గించారంటూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపినా, మెడికల్ బోర్డు, కారుణ్య నియామకాలు, ప్రభుత్వ బకాయిల వసూలు వంటి కీలక అంశాలపై దీర్ఘకాలిక ఉద్యమాలు లేకపోవడం కార్మికుల్లో నిరాశను పెంచింది. నిరసనలు ప్రతీకాత్మకంగానే మిగిలిపోయాయన్న విమర్శలు ఉన్నాయి.

### ▣పోరాట చరిత్ర క్షీణించుతోందా?

ఒకప్పుడు ఉద్యమాలకు మారుపేరుగా ఉన్న సింగరేణి యూనియన్లలో పోరాట ఉత్సాహం తగ్గిందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎరుపు-ఆకుపచ్చ కార్డు విధానం, డిపెండెంట్ల వయోపరిమితి వంటి కొన్ని సమస్యల్లో పురోగతి ఉన్నా, అనేక ప్రధాన డిమాండ్లు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి.

### ▣మిగిలిన కాలం కీలకం

గుర్తింపు కాలపరిమితి ముగియడానికి ముందు మిగిలిన కొన్ని నెలలు యూనియన్లకు కీలక పరీక్షగా మారాయి. ఇప్పటికైనా ప్రధాన హామీల అమలుపై దృష్టి పెట్టి, కార్మిక సమస్యలపై స్పష్టమైన చర్యలు తీసుకుంటేనే విశ్వాసం పునరుద్ధరమవుతుందన్న హెచ్చరిక గనుల నుంచి వినిపిస్తోంది. లేకపోతే ఈ రెండేళ్ల 'అధికారంలో ఉన్నా ఫలితం లేని కాలం'గా చరిత్రలో మిగిలిపోతాయన్న భావన బలపడుతోంది....

# శాసన సభలో గళమెత్తిన ప్రభుత్వ విప్



వేములవాడ, ప్రభాతవార్త: రాష్ట్ర శాసన సభ సమావేశాల్లో సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గల్ఫ్ కార్మికుల సంక్షేమ అంశాలపై గళమెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సలహా మండలి ఏర్పాటు చేయడంతోపాటు గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా 2026-27 బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, వారికి సమగ్ర సహాయం అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే సిఎం ప్రవాసి ప్రజావాణి ఫిర్యాదు కేంద్రంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. గల్ఫ్ కార్మికుల పిల్లల విద్యకు పెద్దపీట వేయాలని, సుమారు 10లక్షల మంది గల్ఫ్ కార్మికుల పిల్లలు ఉన్న నేపథ్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి గురుకులాల్లో వారికి ప్రత్యేకంగా సీట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రవాసి భారతీయ దివాస్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రవాసి తెలంగాణ దివాస్ నిర్వహించి ప్రవాసులను సత్కరించడంతోపాటు వారి సమస్యను వినడం ద్వారా వారికి మనోధైర్యం కల్పించవచ్చని తెలిపారు. ఈ దిశగా టామ్‌కామ్, ఎన్ఎసి సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రతి నెల సుమారు 100 ప్రసవాలు జరుగుతున్నాయని, ప్రస్తుతం ఉన్న మాత శిశు సంరక్షణను 50 పడకలకు పెంచాలని కోరారు.

# కమిషనరేట్ కేంద్రంలో పలు విభాగాలను తనిఖీ చేసిన సీపీ

### రికార్డులను క్షుణ్ణంగా పరిశీలన

### విధుల్లో అలసత్వం వహించవద్దని ఆదేశం





**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని పలు కీలక కార్యాలయాలను మరియు విభాగాలను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల నిర్వహణ, రికార్డుల నమోదు మరియు భద్రతా విభాగాల పనితీరును ఆయన స్వయంగా పర్యవేక్షి ంచారు.కమిషనర్ కార్యాలయం, ఆర్ ఐ అడ్మిన్ కార్యాలయం: అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో ఫైళ్ల నిర్వహణ, సిబ్బంది హాజరు , సర్వీస్ రికార్డులను పరిశీలించారు.

**మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం:**

పోలీస్ వాహనాల స్థితిగతులు, లాగ్ బుక్స్ , వాహనాల మెయింటెనెన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయుధాగారం తనిఖీ ఆయుధాల నిల్వ, వాటి భద్రత మరియు రిజిస్టర్లను తనిఖీ చేశారు.

**హోం గార్డ్స్ విభాగం:**

హోం గార్డ్స్ కేటాయింపులు, వారి విధులకు సంబంధించిన వివరాలను సమీక్షి ంచారు.స్పెషల్ యాక్షన్ టీమ్ , డాగ్ స్క్వాడ్: ప్రత్యేక దళాల సంసిద్ధతను, డాగ్ స్క్వాడ్ నిర్వహణ , వాటి శిక్షణ గురించి అధికారులకు సూచనలు చేశారు.

**బాంబ్ డిస్పోజల్ టీమ్:**

అత్యవసర సమయాల్లో ఉపయోగించే పరికరాల పనితీరును, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు.తనిఖీ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి విభాగంలో రికార్డులు సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వ ఆస్తులను (వాహనాలు, ఆయుధాలు) బాధ్యతాయుతంగా కాపాడుకోవాలని సూచించారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సేవలను మరింత వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ , భీంరావు కమిషనరేట్ ఏవో మునిరామయ్య , ఆర్.ఐలు రజినీకాంత్ , కిరణ్ , ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల నీటి పారుదల శాఖ ఉద్యోగుల నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నీటి పారుదల శాఖ సమావేశం మందిరం నందు ఏర్పాటుచేసిన నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశానికి టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, నీటి పారుదల శాఖ ఉద్యోగుల అడాక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ శ్రీ సంగ్నె లక్ష్మణరావు గారు, కరీంనగర్ జిల్లా టిఎన్జీఓ ఉపాధ్యక్షులు గంగారావు రమేష్, టీజీవో ఉపాధ్యక్షులు విజేందర్, టిఎన్జీఓ కోశాధికారి సాహెద్ బాబు, నాయకులు అజ్గర్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా, ఎన్నికల అధికారిగా టీజీవో జిల్లా కార్యదర్శి ఎన్టీపిఎ మామిడి రమేష్ వ్యవహరించగా నీటి పారుదల శాఖ (టింగో) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మరియు అడ్హాక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సంగెం లక్ష్మణ్ రావు లు మాట్లాడుతూ టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మరం జగదీశ్వర్ గారు మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని గార్ల ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారామవుతాయని, ఎల్లవేళలా రాష్ట్ర నాయకత్వం వెంట ఉండాలని అన్నారు. జిల్లా అధ్యక్షులుగా వి.అమరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శిగా వి.రాజేశం, కోశాధికారిగా జి. మధుకర్, సహాధ్యక్షులుగా సిహెచ్.రాములు, ఉపాధ్యక్షులుగా మల్లయ్య, శ్రీనివాస్ స్వామి, హకీమ్, రాజేశ్వరి, జాయింట్ సెక్రెటరిలుగా శ్రీకాంత్, మొహినుద్దీన్, లక్ష్మినారాయణ, సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా శ్రీనివాస్, పబ్లిసిటీ సెక్రటరీ గా ముస్తాక్ అలీ, ఆఫీస్ సెక్రటరీ గా గణేష్, స్పోర్ట్స్ సెక్రటరీ గా రాందాస్, కార్యవర్గ సభ్యులుగా సిరాజ్ పాషా, నరేష్, నరేందర్, సర్వర్ బియబాని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ప్రకటించారు.

# క్రీడలతో ఆరోగ్యం, మానసికోల్లాసం

పెద్దపల్లి, ప్రభాతవార్త: కీడలతో ఆరోగ్యం, మానసికోల్లాసం లభిస్తుందని మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాధాస్వామి, క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా టోర్నమెంట్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదట టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించి, ఇరుజట్ల ఆటగాళ్లను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కార్తీక్, స్వామి, నాయకులు నల్లు, రాజయ్య, బొడ్డుపల్లి లక్ష్మణ్ ఉన్నారు.



## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### మాజీ సర్పంచుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

**ఇనుగుర్తి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

నేటి నుండి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంలో ఇనుగుర్తి మండల పరిధిలోని సర్పంచులను ఎస్సై కర్ణాకర్ణిగా



ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన మాజీ సర్పంచులు దార్ల రాంమూర్తి, గాయపు జైపాల్ రెడ్డి, మామిడి శోభన్ బాబు, బానోత్ రామన్న నాయక్ లు మాట్లాడుతూ.. వారి పాలక వర్గాల సమయం ముగిసి రెండేండ్లకు పైగా దాటి ప్రస్తుతం కొత్త పాలక వర్గాలు ప్రమాణ స్వీకారాలు చేసినప్పటికీ ఇంకా ఒక్కో గ్రామ పంచాయితీ పరిధిలో దాదాపు 10 నుండి 30 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉంచి ప్రభుత్వ మాజీ సర్పంచుల పట్ల నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. ఈ విధానానికి ఇకనైనా స్వస్తి పలికి వెంటనే ఇంకా జాప్యం చేయకుండా పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేసి అప్పులపాలైన మాజీ సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఇదే విధానం కొనసాగితే ప్రస్తుతం ఎన్నికైన సర్పంచులు సైతం కొత్తగా పంచాయితీ పరిధిలో పనులు చేపట్టాలంటే బిల్లులు విడుదలైతాయో కావో అన్న సందేహాలు నెలకొనే పరిస్తితులు ఉన్నాయన్నారు.

## మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు

**ఇనుగుర్తి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

గొర్రెలు, మేకలు ఆరోగ్యానికి నట్టల నివారణ మందులను తప్పకుండా వేయించాలని ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం సర్పంచ్ రాయిలి భవాని శేఖర్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉచితంగా



సరఫరా చేస్తున్న నట్టల మందును సోమవారం గ్రామంలో గొర్రెలు, మేకలకు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నట్టల మందు వినియోగంతో పశువుల్లో ఉండే పురుగులు నివారించబడతాయని, తద్వారా వాటి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల జీఎంపీఎస్ అధ్యక్షుడు చిన్నాల కట్టమల్లు, గ్రామ సోసైటీ అధ్యక్షుడు నర్ర సుధాకర్, ఎల్లయ్య, లింగయ్య, యాకాంబ్రం, అశోక్, వెంకన్న, దేవేందర్, యాకన్న, మల్లయ్య, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి లో 146 దరఖాస్తులను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించారు . ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పుడు వరకు ప్రజావాణిలో దరఖాస్తులు పెండింగ్లో ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఆన్లైన్లో సంబంధిత దరఖాస్తులను పరిష్కరించి పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు



## కేయూలో వీర్‌బాల్ దివస్ పోస్టర్ ఆవిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్, సోషాలజీ, సోషల్ వర్క్ విభాగాలు సంయుక్తంగా జనవరి 3, 2026న నిర్వహించనున్న "వీర్ బాల్ దివస్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో.వి.రామచంద్రం, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో.మామిడాల ఇస్తారి, కేయూ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రో. తాళ్ళపల్లి మనోహర్, సోషాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డా.ఎం.స్వర్ణలత, ఆ విభాగపు ఆచార్యులు డా.కే.సుభాష్,



డా.కే.ప్రసన్న, డా.ఎస్.సాహితీ, ఎం.జాస్మిన్, బి.రజిత ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ప్రో.ఈసం నారాయణ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేయూ రిజిస్ట్రార్ ప్రో. వి. రామచంద్రం మాట్లాడుతూ, మినిస్టర్ ఆఫ్ వుమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం దేశంకోసం, ధర్మంకోసం కేవలం 7సంవత్సరాల వయసులో ప్రాణాలను త్యాగంచేసిన జోరావర్ సింగ్ ఫతేసింగ్‌ల స్మారకార్థం "వీర్ బాల్ దివస్" ను జనవరి 3న కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు.

## నేరస్తులకు ఎలాంటి పైరవీలకు తావు లేదు

**-సాధ్యమైన సమస్యలు మాత్రమే పరిష్కరించాలి**

**-మేజర్ సమస్యల్లో అతిగా జోక్యం చొప్పించవద్దు-ఎస్ఐ వంశీకృష్ణ**

**సంగెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



నేరస్తులకు ఎలాంటి పైరవీలకు తావు లేదని సంగెం ఎస్ఐ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఇటీవల స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ లతోపాటు ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు కలిసి 33 గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సంగెం మండల ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఎస్సైవంశీకృష్ణ లను విడుతల వారీగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే సోమవారం సర్పంచ్ కరుజుగుత్త గోపాల్, ఉప సర్పంచ్ సోలగుడి రఘు, సర్పంచ్ సోలగుడి ప్రవీణ్ తో పాటు వార్డ్ మెంబర్లు కలిసి తాసిల్దార్ రాజకుమార్, ఎస్సై వంశీకృష్ణ లను కలిసి పుష్పగుచ్చాలు అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్లను ఉద్దేశించి ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ ముందుగా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్లకు, పాలకవర్గానికి పేరుపేరునా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ విధంగా మాట్లాడుతూ నేరస్తులకు ఎలాంటి పైరవీలకు తావు లేదని, నేరం చేసిన వారికి సహాయ సహకారం అందించవద్దని, రాజకీయ నాయకులతో సిఫారసులకు తావివ్వ కూడదని, చట్టానికి సహకరించాలని ఆయన కోరారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలను సాధ్యమైనటువంటి సమస్యలను మాత్రమే పరిష్కరించాలని, ఏమైనా మేజర్ సమస్యలు గానీ, క్రైమ్ సంఘటనల్లో గాని అతిగా జోక్యం చేసుకోవద్దని, ఏమైనా జటిలమైన సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్కు పంపించాలని ఆయన సర్పంచులకు పెద్దమనుషులకు పత్రిక ద్వారా సందేశాన్ని పంపారు. ప్రతి గ్రామంలో నేర సంఘటనలు, దొంగతనాలు, మద్యము, డ్రగ్స్ సేవించి బజారులో గొడవలకు దారి తీసే అటువంటి సంఘటనలు జరగకుండా నిఘా విభాగం సీసీ కెమెరాలు తూచా తప్పకుండా అమర్చాలని అలాగే ప్రతి వీధిలో కూడా కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలను అదుపులోకి తెచ్చుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కల్పించుకుంటూ ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువకులు, రాజకీయ నాయకులు చట్టానికి సహకరించి నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగరాజు మహేష్ చంద్ర, వార్డ్ మెంబర్లు రంగరాజు అరుణ, అశోక్, ఇటికాల రాములు, ముత్యాల రాణి, బుట్టి కుమారస్వామి, గోదల ఈశ్వర్, ఇటికాల సమ్మక్క, కరుజుగుత్త రవీందర్, రాణి, ముత్యాల రామనీల, మోడెం సతీష్, నాయకులు బత్తుల బక్కయ్య, ఇటికాల సుమన్, మైనాల రవీందర్, అవినాష్, సోలగుడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ సోలగూడి రఘు, కరుజుగుత్త గోపాల్, ఇటికాల వీరయ్య, యూత్ నాయకులు సోలగూడి ప్రమోద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లపై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం

### మొదటిసారి రూ.5 వేలు, 2వ సారి రూ.10వేల జరిమానా

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

రోడ్లపై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని, ఎవరు కూడా కేజీ వీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్లపై నడపరాదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డుపై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్‌తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, దీని పై రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్ల పైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చోరీ ఘటనపై న్యాయం చేయాలికమిషనర్‌ను ఆశ్రయించిన ఐపీఎఫ్ పాస్టర్లు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా పరిధిలో ఇటీవల జరిగిన చోరీ ఘటనపై న్యాయం చేయాలని కోరుతూ ఇంటర్-డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపీఎఫ్) జిల్లా విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌ను ఆశ్రయించింది. ఐపీఎఫ్ సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులతో కలిసి కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐపీఎఫ్‌కు చెందిన క్రియాశీల సభ్యుడు, హెబ్రోన్ ప్రార్థనా మందిరం దైవజనుడు పాస్టర్ సి.హెచ్. శ్యామ్ బాబు నివాసంలో ఈ నెల 22వ తేదీ రాత్రి జరిగిన దొంగతన ఘటన వివరాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. క్రిస్మస్ సువార్త సమావేశాన్ని అడ్డుకునే ఉద్దేశంతో గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి రూ.5 లక్షల నగదు, సుమారు రూ.1.10 లక్షల విలువైన ఆపిల్ మ్యాక్‌బుక్‌తో పాటు ఇతర విలువైన వస్తువులను అపహరించినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కాగా, సంబంధిత అంగీకార పత్రం కూడా జారీ అయినట్లు ఐపీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ ఆఫ్ పోలీస్, దర్యాప్తును వేగవంతం చేసి, దొంగతనానికి పాల్పడిన వారిని గుర్తించి అపహరించిన వస్తువులు వీలైనంత త్వరగా తిరిగి లభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐపీఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాస్టర్ యం. మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి. డిలైట్, ఐపీఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బాధితుడు పాస్టర్ సి.హెచ్. శ్యామ్ బాబు మరియు ఆయన కుటుంబ సభ్యులు కూడా కమిషనర్‌ను కలిసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఐపీఎఫ్ నాయకులు మాట్లాడుతూ, దేవుని సేవలో నిమగ్నమై సమాజంలో శాంతి, సామరస్యం కోసం పనిచేస్తున్న సేవకులపై ఇటువంటి ఘటనలు తీవ్ర మానసిక వేదన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. దోషులను త్వరగా పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.

## పరం పోగు భూమిని అక్రమంగా అమ్మిన, కొన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పరం పోగు భూమిని అక్రమంగా అమ్మిన, కొన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ధర్మారం మండలం పైడి చింతలపల్లి గ్రామానికి చెందిన ముంతమళ్ల అంజమ్మ రాజయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. తాను 37 సంవత్సరాల నుంచి సర్వే నెంబర్ 54లో గల 1.03 గుంటల భూమిని సాగు చేసుకుం టున్నానని, గ్రామ మాజీ సర్పంచ్ బద్దం సంతోష్ రెడ్డి సర్పంచ్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ భూమిని అక్రమంగా వేరే గ్రామస్తుడైన మంత్రి రమేష్‌కు అమ్మాడని తెలిపారు. తాను భూమిలో కందకం తీసుకోగా మాజీ సర్పంచ్ తనపై పోలీసు కేసు పెట్టించి, ఈ భూమిలోకి వస్తే బాగుండదని, అంతు చూస్తానని బెదిరింపులకు గురి చేశాడని ఆరోపించారు. ఈ విషయంపై గమనించి ప్రభుత్వ పరం పోగు భూమిని అమ్మిన, కొన్న వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకొని, తనకు పట్టా చేయించి న్యాయం చేయాలని కోరారు.